శ్రీ క్రోధి నామ సంవత్సరం; ఉత్తరాయణం;
హేమంత రుతువు, పుష్యమాసం, బహుళపక్షం
అష్టమి: మ. 1.17 తదుపరి నవమి స్వాతి: రా. 1.00
తదుపరి విశాఖ వర్జ్యం: లేదు అమృత ఘడియలు:
మ. 3.15 నుంచి 5.02 వరకు దుర్ముహూర్తం: ఉ. 11
.49 నుంచి 12.33 వరకు రాహుకాలం: మ. 12.00
నుంచి 1.30 వరకు సూర్యోదయం: ఉ.6.38;
సూర్యాస్తమయం: సా.5.45

# సిటీటైమ్స్
తెలుగు దినపత్రిక

## సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌కు గుండెపోటు



**దెహ్రాదూన్:** సికింద్రాబాద్ భారాస ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ అస్వస్థతకు గురయ్యారు. దెహ్రాదూన్ పర్యటనలో ఉన్న ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పద్మారావుకు స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని తెలిపారు.

బుధవారం- 22- జనవరి 2025 | సంపుటి : 25 సంచిక : 209 | పేజీలు - 8 వెల : రూ 3 | www. citytimes news.com




## జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు

జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు లభించింది

ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది.

**దిల్లీ ,(సిటీ టైమ్స్):**

జనసేన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల జాబితాలో జనసేనను ఈసీ చేర్చింది. అలాగే, ఆ పార్టీకి గాజు గ్లాసు గుర్తును రిజర్వ్ చేసింది. ఈ మేరకు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. సార్వత్రిక ఎన్నికల్లో 100 స్ట్రైక్‌రేట్‌తో విజయం నమోదు చేసిన పార్టీగా జనసేన రికార్డు సృష్టించిన విషయం తెలిసిందే. పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాల్లో, 2 లోక్‌సభ స్థానాల్లో అఖండ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో తమ పార్టీ గుర్తింపు పొందిన పార్టీగా నిలిచి గాజు గ్లాసు గుర్తును రిజర్వు చేసుకుందని జనసేన 'ఎక్స్' వేదికగా వెల్లడించింది.

# దావోస్‌లో తెలంగాణ రైజింగ్ నినాదం




### తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు యూనిలివర్ సంస్థ సంసిద్ధత

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం వరుస భేటీలు, చర్చలు

### దావోస్‌లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం

**దావోస్,(సిటీ టైమ్స్):**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో 'ఇండస్ట్రీస్ ఇన్ ఇంటెలిజెంట్ ఏజ్' థీమ్‌తో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ రైజింగ్ నినాదంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం వరుస భేటీలు, చర్చలు జరుపుతోంది. ప్రముఖ బహుళజాతి సంస్థ యూనిలివర్ కంపెనీ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. ఆ కంపెనీ సీఈవో హీన్ షూమేకర్, చీఫ్ సప్లై చెయిన్ ఆఫీసర్ విల్లెం ఉయిజెన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. కామారెడ్డి జిల్లాలో పామాయిల్ తయారీ యూనిట్ ఏర్పాటుకు యూనిలివర్ సంస్థ అంగీకరించింది. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌ల తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. తెలంగాణ

## తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న గ్రామ సభలు

ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు

**హైదరాబాద్,(సిటీ టైమ్స్):**

ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు కొనసాగుతున్నాయి. 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. ఈ నెల 24 వరకు ఇవి కొనసాగనున్నాయి. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరిస్తున్నారు.

**గ్రేటర్‌లో కనిపించని వార్డు సభల నిర్వహణ**

జీహెచ్ఎంసీ పరిధిలో వార్డు సభల నిర్వహణ కనిపించడం లేదు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం వార్డు సభలు మొదలు కాలేదు. జీహెచ్ఎంసీ పరిధిలో లబ్ధిదారులను గుర్తించేందుకు అధికారుల సర్వే ఇంకా పూర్తి కాలేదు. గ్రేటర్‌లో సర్వే పూర్తయ్యాక ఫిబ్రవరి 1 నుంచి వార్డు సభలకు సన్నాహాలు చేస్తున్నారు.

## అమెరికా జన్మతః పౌరసత్వం రద్దు..

### భారతీయులపై ప్రభావమెంత? చట్ట సవరణ సాధ్యమేనా?



**అమెరికా ,(సిటీ టైమ్స్):**

వలసదారులకు అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం అందించే చట్టాన్ని నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రద్దు చేశారు. దాదాపు వందేళ్లుగా అమల్లో ఉన్న విధానానికి ఒక్క ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌తో ఫుల్‌స్టాప్ పెట్టారు. "అక్రమ వలసదారులకు అమెరికాలో పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించదు" అని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే, ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రవాస భారతీయులపై ఎలాంటి ప్రభావం చూపిస్తుంది? చట్ట సవరణ సాధ్యమేనా?

**ఏంటీ జన్మతః పౌరసత్వ హక్కు**

అమెరికా చట్టాల ప్రకారం.. ఆ దేశ పౌరులకు పుట్టిన వారికి మాత్రమే కాకుండా.. అమెరికాలో జన్మించిన ప్రతి ఒక్కరికీ అక్కడి పౌరసత్వం లభిస్తుంది. అమెరికా గడ్డపై పుట్టినవారంతా ఈ దేశ పౌరులే అనే ఉద్దేశంతో 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ద్వారా శరణార్థుల పిల్లలకు అమెరికా జన్మతః పౌరసత్వాన్ని

(మిగతా 2 లో)



## ఎంపీ ఈటల రాజేందర్‌పై కేసు నమోదు

ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌పై పోలీసులు కేసు నమోదు

**పోచారం ,(సిటీ టైమ్స్):**

మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌పై కేసు నమోదు అయింది. సెక్యూరిటీ విధుల్లో ఉండగా తనపై దాడి చేశారని గ్యార ఉపేందర్

(మిగతా 2 లో)

## భీకర ఎన్‌కౌంటర్.. రణరంగంలా ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతం

### ఛత్తీస్‌గఢ్ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

**ఛత్తీస్‌గఢ్,(సిటీ టైమ్స్):**

ఛత్తీస్‌గఢ్ఒడిశా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇప్పటి వరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం. భీకర ఎన్‌కౌంటర్ కొనసాగుతుండటంతో రెండు రాష్ట్రాల సరిహద్దులోని అటవీప్రాంతం రణరంగంలా మారింది. ఎన్‌కౌంటర్‌లో ఇప్పటి వరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు భద్రతా బలగాలు గుర్తించాయి. మరి కొంత మందికి తీవ్రగాయాలవడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు 16 మంది మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మావోయిస్టులను చుట్టుముట్టిన కోబ్రా సైనికులు లొం



గిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. మరో వైపు ఏకే 47లతో మావోయిస్టులు పెద్ద ఎత్తున కాల్పులు జరుపుతున్నారు. ఘటనా స్థలంలో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు ఆపరేషన్ ముమ్మరం చేశాయి.



## సరూర్‌నగర్‌లో కిడ్నీ రాకెట్.. అలకనంద ఆసుపత్రి సీజ్

సరూర్‌నగర్ డివిజన్‌లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ వ్యవహారం కలకలం

**హైదరాబాద్,(సిటీ టైమ్స్):**

సరూర్‌నగర్ డివిజన్‌లోని అలకనంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కిడ్నీ రాకెట్ వ్యవహారం కలకలం రేపింది. అనుమతి లేకుండా ఆసుపత్రి నిర్వహణ, కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు జరుగుతున్నాయన్న సమాచారంతో మంగళవారం సాయంత్రం ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు.. సిబ్బందితో కలిసి

(మిగతా 2 లో)



## కరడుగట్టిన నేరస్థుడు బుర్హానుద్దీన్ అరెస్ట్

**హైదరాబాద్,(సిటీ టైమ్స్):**

ఓ హత్యాయత్నం కేసులో తప్పించుకు తిరుగుతున్న బుర్హానుద్దీన్‌ను మెయినాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడిపై పలు పోలీస్ స్టేషన్లలో 15 కేసులున్నాయి. భూ కబ్జాతో పాటు బెదిరింపులు, మోసాలు, దాడులు వంటి కేసులు ఉన్నాయి. 2011లో మైనింగ్ కాంట్రాక్ట్ ఇవ్వాలంటూ ఝార్ఖండ్ సీఎంకు సైతం నిందితుడు ఫోన్ చేసినట్టు పోలీసులు తెలిపారు. కాంగ్రెస్

(మిగతా 2 లో)

## 'కాళేశ్వరం' లక్ష్యమేంటి.. ఆదాయ సృష్టి ఎలా?

### రామకృష్ణారావును ప్రశ్నించిన కమిషన్

**హైదరాబాద్,(సిటీ టైమ్స్):**

ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కాళేశ్వరం కమిషన్ ఎదుట హాజరయ్యారు. ఆయన్ను కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ విచారించారు. ఇప్పటికే రామకృష్ణారావు సమర్పించిన అఫిడవిట్, కాగ్ నివేదిక ఆధారంగా ప్రశ్నించారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణాలు, ప్రాజెక్టు డిజైన్‌లు, బడ్జెట్ కేటాయింపులపై కమిషన్ ప్రశ్నించింది. కార్పొరేషన్‌కు నిధులు ఎలా సమకూర్చారు? కార్పొరేషన్ ద్వారా ఆదాయాన్ని ఎలా జనరేట్ చేస్తారు? డిజైన్ల విషయంలో నిబంధనలు పాటించారా? అని కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల బాధ్యత ప్రభుత్వానిదేనని రామకృష్ణారావు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో కోర్ కమిటీ రికార్డులు లేవని కమిషన్ ముందు చెప్పారు. ప్రాజెక్టు తొందరగా కట్టారు కానీ, నిబంధనలు

(మిగతా 2 లో)





## పదేళ్లలో 8 లక్షల మంది విద్యార్థులు తగ్గారు

2

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి ఇదీ

గురుకులాల్లోనూ నాలుగేళ్లుగా తగ్గుముఖం



# అమెరికా జన్మతః పౌరసత్వం రద్దు..

(మొదటి పేజీ తరువాయి)

అందిస్తోంది. ఇప్పటి వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగింది. అయితే, తాజాగా ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులతో దీనికి బ్రేక్ పడింది. ట్రంప్ ఉత్తర్వుల ప్రకారం.. బిడ్డకు జన్మనిచ్చే సమయానికి తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా, ఒక వేళ తండ్రి చట్టబద్ధంగా అమెరికాలో ఉన్నప్పటికీ.. శాశ్వత నివాసి కాకపోయినా పుట్టిన పిల్లలకు అమెరికా పౌరసత్వం రాదు. అలాగే, తండ్రి శాశ్వత నివాసి అయినప్పటికీ.. తల్లి తాత్కాలిక వీసా మీద అమెరికాలో నివాసం ఉంటున్నా అదే నియమం వర్తిస్తుంది.

**ప్రవాస భారతీయులపై ప్రభావం ఉంటుందా?**

అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయుల సంఖ్య చాలా వేగంగా పెరుగుతోంది. 2024 చివరి నాటికి 5.4 మిలియన్ల మంది ఎన్నారైలు అక్కడ నివసిస్తున్నారు. అమెరికా మొత్తం జనాభాలో సుమారు 1.47 శాతం భారతీయులే. వీరిలో 34 శాతం మంది అమెరికాలో పుట్టినవారు. మిగతావారంతా వలసదారులు. ఈ నేపథ్యంలో ట్రంప్ తీసుకున్న నిర్ణయం భారతీయులపై ప్రభావం చూపిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. తాత్కాలిక వీసాపై అమెరికా వెళ్లి.. గ్రీన్ కార్డుకోసం వేచిచూస్తున్న వారికి పుట్టిన పిల్లలెవరికీ అమెరికా పౌరసత్వం లభించదు.

**ప్రభావం ఎలా?**

- అమెరికాలో భారతీయ తల్లిదండ్రులకు పుట్టిన పిల్లలకు ఇప్పటిలా అక్కడి జన్మతః పౌరసత్వం లభించదు.
- ఇప్పటికే గ్రీన్ కార్డు రాక ఇబ్బంది పడుతున్న చాలా మంది భారతీయ వలసదారులు, వారి పిల్లలకు కూడా అక్కడి పౌరసత్వం రాకపోతే.. గ్రీన్ కార్డు జారీ ప్రక్రియ మరింత ఆలస్యమవుతుంది.
- అమెరికాలో జన్మించిన వారికి జన్మతః పౌరసత్వం లభించకపోతే.. వారికి 21 ఏళ్లు నిండిన తర్వాత తమ తల్లిదండ్రులను అమెరికాకు తీసుకొస్తామని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేరు. దీనివల్ల తల్లిదండ్రులు భారత్‌లో, పిల్లలు అమెరికాలో ఉండాల్సి వస్తుంది. చట్టపరమైన సమస్యలు ఎదురుకావొచ్చు.
- 'బర్త్ టూరిజం' మాయమైపోతుంది. పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించాలన్న ఉద్దేశంతో.. ఉన్నత స్థితిలో ఉన్న చాలా మంది భారతీయ మహిళలు.. డెలివరీ సమయానికి అమెరికా వెళ్లిపోతుంటారు. దీనినే 'బర్త్ టూరిజం' గా చెబుతుంటారు. ఇకపై దీనికి బ్రేక్ పడనుంది.
- నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాపై అమెరికా వెళ్లిన భారతీయ విద్యార్థులకు జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించడం దాదాపు అసాధ్యం. అమెరికాలో ఉంటున్న విదేశీ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే. ప్రత్యేకంగా ఇంజినీరింగ్, టెక్నాలజీ విభాగాల్లో ఎక్కువగా ఉంటారు. వీరిలో కొందరు ఇతర దేశాలకు చెందిన వారిని అక్కడే వివాహం చేసుకుంటారు. ఇలాంటి వారు ఇకపై పిల్లల విషయంలో చాలా సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.
- 2011లో అమెరికా ఇమ్మిగ్రేషన్ కౌన్సిల్ విడుదల చేసిన వాస్తవ పత్రం ప్రకారం.. ఒక వేళ జన్మతః పౌరసత్వాన్ని నిలిపివేస్తే దాని ప్రభావం దాదాపు అందరిపైనా పడుతుంది. అమెరికా ప్రజలు కూడా తమ పిల్లలు ఈ దేశానికి చెందిన వారే అని నిరూపించుకోవాల్సి వస్తుంది.
- అంత సులువు కాదు
- అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసినప్పటికీ, ఈ విధానాన్ని రద్దు చేసేందుకు న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశముంది. అమెరికా రాజ్యాంగంలోని నిబంధనలను మార్చడం చాలా సుదీర్ఘ ప్రక్రియ అంతేకాకుండా సవాళ్లతో కూడుకున్నది. అమెరికా రాజ్యాంగాన్ని సవరించడానికి హౌస్, సెనేట్‌లో మూడింట రెండొంతుల మెజారిటీ ఓట్లు అవసరం. ఆ తర్వాత రాష్ట్ర శాసనసభల్లో నాలుగింట మూడొంతుల మంది దానిని ఆమోదించాలి. కొత్త సెనేట్‌లో డెమొక్రాట్‌లకు 47 స్థానాలు ఉండగా.. రిపబ్లికన్లకు 53 స్థానాలున్నాయి. మరోవైపు హౌస్‌లో డెమొక్రాట్లకు 215 స్థానాలు, రిపబ్లికన్లకు 220 స్థానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ రాజ్యాంగ సవరణ అంత సులభం కాకపోవచ్చు.

# దావోస్‌లో తెలంగాణ రైజింగ్ నినాదం

(మొదటి పేజీ తరువాయి)

పెవిలియన్‌లో ప్రముఖ లాజిస్టిక్స్ కంపెనీ ఎజిలిటీ చైర్మన్ తారెక్ సుల్తాన్‌తో మంత్రి శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి, రైతుల ఆదాయం పెంచేందుకు ఇస్తున్న ప్రాధాన్యతలపై చర్చించారు. కాలిఫోర్నియాకు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కంపెనీ సాంబనోవా సంస్థ చీఫ్ గ్రోత్ ఆఫీసర్ సూలేతో మంత్రి శ్రీధర్ బాబు చర్చలు జరిపారు. రాష్ట్రంలో సెమీ కండక్టర్ల పరిశ్రమలకు సంబంధించిన పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు.

**దావోస్‌లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం**

ప్రపంచ ఆర్థిక వేదిక శిఖరాగ్ర సదస్సులో భాగంగా దావోస్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం.. అక్కడ తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, జయంత్ చౌదరీలతో రేవంత్ బృందం సమావేశమైంది. రాష్ట్రానికి చెందిన పలు ప్రాజెక్టులపై కేంద్ర మంత్రులతో చర్చించింది. మరోవైపు దావోస్‌లో పలు అంతర్జాతీయ సీఈవోలతో సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు భేటీ కానున్నారు.



# కరడుగట్టిన నేరస్థుడు బుర్హానుద్దీన్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

అగ్రనేత రాహుల్ గాంధీ పీఏ నంటూ కూడా పలువురిని మభ్యపెట్టినట్టు గుర్తించారు. ఆ కేసులో అరెస్టయి జైలు పాలయ్యాడు. ఏపీ మాజీ మంత్రి కుమారుడిని హనీ ట్రాప్ చేసి రూ.లక్షల్లో డబ్బులు వసూలు చేసినట్టు పోలీసులు వివరించారు. ఈడీ కేసులో ఓ ఐఏఎస్ అధికారిని సైతం బ్లాక్ మెయిల్ చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు నిందితుడి పై ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కూడా కేసులు ఉన్నాయి. ఇతనిపై పోలీసులు రౌడీషీట్ తెరిచారు. తాజాగా బుర్హానుద్దీన్ మరో 9 మందితో కలిసి హాకీ స్టిక్స్, ఇనుపరాడ్లు, క్రికెట్ బ్యాట్లతో భయభ్రాంతులకు గురి చేసి ఖాళీ స్థలం కబ్జాకు యత్నించినట్టు మహ్మద్ హఫ్రోజ్ బేగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ ముఠాను అరెస్టు చేశారు.



# ఎంపీ ఈటల రాజేందర్‌పై కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

ఫిర్యాదు చేశాడు. దీంతో పోచారం పోలీసులు ఎంపీపై కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఏకశిలానగర్‌లో మంగళవారం ఈటల పర్యటించారు. బాధితుల ఫిర్యాదుతో స్థిరాస్తి దళారిపై ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో దళారిపై ఎంపీ చేయిచేసుకున్నారు. ఇంటి స్థలాల యజమానులను ఇబ్బంది పెడుతున్నారని ఈ సందర్భంగా ఈటల మండిపడ్డారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. తనపై 30 మంది దాడిచేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈటల రాజేందర్‌తో పాటు ఏనుగు సుదర్శన్ రెడ్డి, శివారెడ్డి , బస్వరాజ్,



బుబైర్ అక్రమ్‌లపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.



# సరూర్‌నగర్‌లో కిడ్నీ రాకెట్.. అలకనంద ఆసుపత్రి సీజ్

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీలు నిర్వహించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన అమాయకులకు డబ్బులు ఆశ చూపి, ఇతర ప్రాంతల నుంచి డాక్టర్లను తీసుకొచ్చి కిడ్నీ మార్పిడి చికిత్సల ద్వారా డబ్బులు దండుకుంటున్నారు. ఈ విషయం బయటికి వెలుగు చూడటంతో వైద్యారోగ్య శాఖ అధికారులు ఆసుపత్రికి చేరుకుని పోలీసుల సహకారంతో తనిఖీలు చేపట్టారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు, కర్ణాటకకు చెందిన ఇద్దరికి కిడ్నీ మార్పిడి చికిత్సలు జరిగినట్టు పోలీసులు గుర్తించారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళలు కిడ్నీలు ఇవ్వగా.. వాటిని కర్ణాటకకు చెందిన ఇద్దరు రోగులకు అమర్చినట్టు దర్యాప్తులో తేలింది. కిడ్నీ దాతలతో పాటు, ఇద్దరు రోగులను నాలుగు అంబులెన్స్‌లలో పోలీసులు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆరు నెలల కిత్రమే అలకనంద ఆసుపత్రి ప్రారంభమైందని, ఇద్దరు వైద్యులతో చిన్న.. చిన్న శస్త్ర చికిత్సలకు మాత్రమే అనుమతి ఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు. ఇటీవలే వారికి కిడ్నీ మార్పిడి చికిత్స జరగడంతో రోగులు అనారోగ్యానికి గురికాకుండా ముందు జాగ్రత్త చర్యగా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్టు చెప్పారు. అలకనంద ఆసుపత్రిని సీజ్ చేసినట్టు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆసుపత్రి ఎండీ సుమంత్ చారీ, ఆసుపత్రి సిబ్బందిని అరెస్ట్ చేసినట్టు సరూర్‌నగర్ పోలీసులు తెలిపారు.

# 'కాళేశ్వరం' లక్ష్యమేంటి.. ఆదాయ సృష్టి ఎలా?

## రామకృష్ణారావును ప్రశ్నించిన కమిషన్



(మొదటి పేజీ తరువాయి)

పాటించలేదని ఈ సందర్భంగా కమిషన్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష్యం, రెవెన్యూ ఎలా జనరేట్ చేస్తారని కమిషన్ ప్రశ్నించగా.. పరిశ్రమలకు నీళ్లు విక్రయించి ఆదాయం పొందేలా చేయడమే ప్రాజెక్టు లక్ష్యమని రామకృష్ణారావు తెలిపారు. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు ఫిజికల్ పాలసీలు పెట్టలేదని ఈ సందర్భంగా కమిషన్ రికార్డులు చూపించింది. నిధుల విడుదల విషయంలో బిజినెస్ రూల్స్ పాటించలేదు, ఆర్థిక పరమైన అంశాల్లో రికార్డులు నిర్వహించలేదని పేర్కొంది. ప్రాజెక్టు కోసం ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ రుణాలు తీసుకుందని, 9 నుంచి 10.5 శాతం వడ్డీతో రుణాలు చెల్లిస్తున్నామని రామకృష్ణారావు వివరణ ఇచ్చారు.

# పదేళ్లలో 8 లక్షల మంది విద్యార్థులు తగ్గారు

- ప్రైవేట్‌లో 31.17 లక్షల నుంచి 36.26 లక్షలకు పెరిగిన ప్రవేశాలు
- 2014-15లో 24.85 లక్షలు... ఈ ఏడాది 16.86 లక్షల మంది
- రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి ఇదీ
- గురుకులాల్లోనూ నాలుగేళ్లుగా తగ్గుముఖం



**హైదరాబాద్:**

రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటేటా గణనీయంగా తగ్గిపోతోంది. గత పదేళ్లలో ఏకంగా 32% అంటే దాదాపు మూడోవంతు తగ్గడం గమనార్హం. రాష్ట్రం ఆవిర్భవించిన 201415 విద్యా సంవత్సరంలో 24.85 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడుల్లో చదువుతుండగా... ప్రస్తుత విద్యా సంవత్సరం(202425) వారి సంఖ్య 16.86 లక్షలకు పడిపోయింది. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు విశ్వాసం తగ్గుతోందని కొందరు అభిప్రాయపడుతుండగా... ఉపాధ్యాయులు మాత్రం గురుకులాలు పెరగడంతో వాటిల్లో చేరుతున్నారని చెబుతున్నారు. అయితే అన్ని రకాల ప్రభుత్వ విద్యాసంస్థల పిల్లల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్నా ఈ పదేళ్ల కాలంలో దాదాపు 4.37 లక్షల మంది తగ్గారని విద్యాశాఖ తాజా గణాంకాలు స్పష్టంచేస్తున్నాయి. మరోవైపు ఉపాధ్యాయుల సంఖ్య మాత్రం దాదాపుగా స్థిరంగా కొనసాగుతోంది. 201415లో 1,11,764 మంది ఉపాధ్యాయులుండగా... ప్రస్తుత ఏడాదికి వారి సంఖ్య 1,11,300కు చేరింది.

**ఈ ఏడాది 1.20 లక్షల మంది దూరం**

పాఠశాల విద్యాశాఖ పరిధిలోని 26,105 ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో ఈ ఏడాది ఏకంగా 1,20,393 మంది తగ్గారు. వీటిల్లో 202324 విద్యా సంవత్సరంలో 18.06 లక్షల మంది ఉండగా... ఈసారి 16.86 లక్షలకు తగ్గిపోయారు. ప్రస్తుత విద్యా సంవత్సరం మరో రెండు లక్షల మంది పిల్లలు తగ్గనున్నారని గత ఆగస్టులో సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేయగా... 1.37 లక్షల మందే తగ్గడం కొంతలో కొంత ఊరట. గత పదేళ్లలో కరోనా కారణంగా 202122లో మాత్రం అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే 17.85% పెరిగారు. ఆ తర్వాత సంవత్సరం నుంచి మళ్లీ భారీగా తగ్గుతూ వచ్చారు.

**గురుకులాలూ కారణం కాదు**

తెలంగాణ ఆవిర్భవించాక గురుకులాలు పెరగడంతో సాధారణ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గుతున్నారని ఉపాధ్యాయ సంఘాలు తరచూ చెబుతుంటాయి. యూడైస్ 202425 గణాంకాలను పరిశీలిస్తే అందులో పాక్షికంగా మాత్రమే వాస్తవం ఉందని స్పష్టమవుతోంది. కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు, పాఠశాల విద్యాశాఖ పరిధిలోని జనరల్ రెసిడెన్షియల్ గురుకులాలు, కేంద్ర ప్రభుత్వ పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాల్లోని విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకున్నా ఏటేటా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలు తగ్గుతున్నట్లు స్పష్టమవుతోంది. రాష్ట్రం ఆవిర్భవించిన 201415లో 2,641 గురుకులాల్లో 3.83 లక్షల మంది విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుత సంవత్సరం 3,434 గురుకులాల్లో పిల్లల సంఖ్య 7.44 లక్షలకు పెరిగింది. పదేళ్లలో అత్యధికంగా నిరుడే 7.61 లక్షల మంది ఉన్నారు. అయితే 201415లో సాధారణ పాఠశాలలు, ఇతర అన్ని గురుకులాల్లో 28.68 లక్షల మంది విద్యార్థులుంటే... ప్రస్తుత విద్యా సంవత్సరం 24.31 లక్షల మందే ఉన్నారు. అంటే ఈ పదేళ్లలో 4.37 లక్షల మంది తగ్గారు. గురుకులాల్లోనూ గత నాలుగేళ్లుగా పిల్లల నమోదులో పెరుగుదల శాతం తగ్గుతోంది. వాటిల్లో 202223లో 0.31%, 202425లో ఏకంగా 2.21% తగ్గిపోవడం గమనార్హం.

**అదే సమయంలో ప్రైవేట్‌లో పైపైకి...**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంటే... ప్రైవేటులో మాత్రం పెరుగుతోంది. వాటిల్లో 2014 15లో 31.17 లక్షల మంది ఉండగా... ప్రస్తుతం 36.73 లక్షలకు పెరగడం గమనార్హం. వాటిల్లో గత పదేళ్ల కాలంలో 201617లో 3.49%, 202122లో 10.24% తగ్గారు. మిగిలిన అన్ని ఏళ్లలోనూ వృద్ధి నమోదైంది. నిరుటితో పోల్చుకుంటే ఈసారి 1.53 లక్షల మంది పెరిగారు.

# నిండు చూలాలిపై కర్కశత్వం!

**హైదరాబాద్ :** అనుమానం పెనుభూతమై.. ఓ నిండు చూలాలు, ఆమె కడుపులోని బిడ్డ ప్రాణాలను అత్యంత కర్కశంగా తీసింది. భార్య కడుపు మీద కూర్చుని భర్త హింసించడంతో గర్భస్థ శిశువు కూడా బయటకు వచ్చి మృత్యువాత పడింది. హైదరాబాద్ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 18న అమానవీయ ఘటన చోటుచేసుకుంది. తొలుత దీన్ని అనుమానాస్పద మృతిగా భావించి దర్యాప్తు చేసిన పోలీసులు.. అవి హత్యలేనని తేల్చారు. నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ జి.అంజయ్య, ఎస్ఐ ఎన్.వెంకన్న కథనం ప్రకారం.. కాచిగూడకు చెందిన అతిపాముల సచిన్ సత్యనారాయణ (21)కు ఇన్‌స్టాగ్రామ్‌లో కాప్రాకు చెందిన స్నేహ(21)తో పరిచయం ఏర్పడింది. 2022లో ఇద్దరూ పెళ్లి చేసుకున్నారు. తొలుత సచిన్ ఫుడ్ డెలివరీ బాయ్‌గా పనిచేసేవాడు. 2023లో వీరికి ఓ బాబు జన్మించాడు. ఆ తర్వాత సచిన్ పని మానేసి జులాయిగా తిరగడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాడు. ఈ క్రమంలో తన బిడ్డను పాతబస్తీకి చెందిన ఓ వ్యక్తికి అమ్మాలని పథకం వేసి రూ.లక్షకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. విషయం తెలుసుకున్న స్నేహ కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు బిడ్డను రక్షించి తిరిగి వారికి అప్పగించారు. అనంతరం అనారోగ్యంతో ఆ బాబు మృతిచెందాడు. వరుస ఘటనలు, గొడవల నేపథ్యంలో భార్యాభర్తలిద్దరూ కొన్నినెలలు దూరంగా ఉన్నారు. కాప్రాలో ఓ గది అద్దెకు తీసుకుని గత ఏడాది డిసెంబరు 11 నుంచి మళ్లీ కలిసి ఉంటున్నారు. అయితే, భార్య 7 నెలల గర్భంతో ఉన్నట్లు తెలుసుకున్న సచిన్..గర్భం ఎలా దాల్చావంటూ వేధించడం మొదలుపెట్టాడు. ఈ క్రమంలోనే ఆమెను మట్టుపెట్టాలని పథకం రచించాడు.

**తప్పించుకోవడానికి పథకం**

ఈ నెల 15న రాత్రి భార్యకు మద్యం తాగించాడు. 16న ఉదయం 5 గంటల సమయంలో భార్య కడుపుపై కూర్చున్నాడు. దిండును ముఖంపై పెట్టి ఊపిరాడకుండా చేసి హతమార్చాడు. మీద కూర్చుని అమానవీయంగా ప్రవర్తించడంతో ఆమె కడుపులో ఉన్న బిడ్డ కూడా బయటకొచ్చి మృత్యువాత పడింది. అనంతరం ఈ ఘటనను ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. వంటగదిలోని సిలిండర్‌ను తీసుకొచ్చి గ్యాస్ లీకయ్యేలా పైపును బయటకు తీసి పారిపోయాడు. సిలిండర్‌లో గ్యాస్ అయిపోవడంతో అతడి పన్నాగం బెడిసికొట్టింది. ఈ నెల 18న గది నుంచి దుర్వాసన రావడంతో ఇరుగుపొరుగు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అక్కడి పరిస్థితులు చూసిన పోలీసులు కేసు నమోదు చేసి భర్తపై అనుమానంతో వెతికారు. నిందితుడు కాచిగూడలో ఉన్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం వెలుగు చూసింది.



**ఆహ్లాదాల నిధి ఉంది... అందుకోగ రమ్మంటోంది**

కనుచూపు మేర పచ్చటి పైట కప్పేసుకున్నట్టు కనిపిస్తున్న అడవి. కనువిందు చేస్తూ అక్కడో నీలి రంగు పులుముకున్న నీటి కుంట. అల్లంత దూరాన వంపులు తిరిగిన ఎత్తయిన కొండలు. వాటి మధ్య ఆహ్లాదపు అందాల నిధిని దోచుకోగ రారమ్మని ఆహ్వానిస్తున్నట్టు ఓ రహదారి. మొత్తంగా ప్రకృతి కాంత పరవశిస్తున్నట్టుగా కన్పిస్తున్న ఈ చిత్రం మంచిర్యాల జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న గఢ్‌పూర్‌లోని 'జంగిల్ సఫారీ' లోనిది. పట్టణానికి రెండున్నర కిలోమీటర్ల దూరంలో దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతం పర్యాటకులను ఆకట్టుకుంటోంది. 20 కి.మీ మేర అడవిలో విహరించేలా అటవీశాఖ ఏర్పాట్లు చేసింది. - మంచిర్యాల





# కులగణన సర్వే ఆధారంగానే రేషన్ కార్డులు జారీ

**క్షేత్రస్థాయి పరిశీలనకు ముసాయిదా గ్రామసభలో ప్రదర్శించిన తర్వాత ఆమోదం**
**సభ్యుల మార్పులు, చేర్పులకు అవకాశం**
**రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ**
**పలు వార్డ్ సభలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి,సిటీటైమ్స్:** ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యమని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ఈ చక్కటి సదవకాశంను సద్వినియోగం చేసుకోవాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. మంగళవారం ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు అమలుకై మియాపూర్ డివిజన్, చందానగర్ డివిజన్ల పరిధిలోని వార్డ్ కార్యాలయాలలో నిర్వహించిన వార్డ్ సభలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, డీసీ మోహన్ రెడ్డిలతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యం అని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని, ప్రతి పేదవాడికి సంక్షేమ పథకం అందేలా అధికారులు కృషి చేయాలని, నిజమైన లబ్ధిదారులందరికి న్యాయం జరుగుతుందన్నారు. మంగళవారం నుండి 24న శుక్రవారం వరకు కొత్త రేషన్ కార్డులు దరఖాస్తులు సేకరణ కార్యక్రమం జరుగుతున్నదని, నియోజకవర్గం లోని అర్హులైన వారంతా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు కోసం ప్రభుత్వం ఓ జాబితాను రూపొందించిందని, ఆ లిస్టులో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన వారు తమ పేర్లు లేవని అర్హులైన చాలా మంది ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసిందన్నారు.ఈ నెల 24వరకు కొత్త రేషన్ కార్డులు దరఖాస్తులు సేకరణ కార్యక్రమం చేపట్టిందన్నారు. వార్డ్ ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లు పరిశీలించి అర్హులైతే వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తారు అని, రేషన్ కార్డుల పంపిణీ అనేది నిరంతరం ప్రక్రియ అని వెల్లడించారు. కులగణన సర్వే ఆధారంగానే తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లు, జీహెచ్ఎంసీ కమిషనరు క్షేత్రస్థాయి పరిశీలనకు పంపిస్తారని, ముసాయిదా జాబితాను గ్రామసభ, మున్సిపా లిటీ వార్డుల్లో ప్రదర్శించి, చదివి వినిపించి, చర్చించిన తర్వాత ఆమోదిస్తారని తెలిపారు. మండల స్థాయిలో ఎంపీడీవో, మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో కమిషనర్లు ఈ ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

**రూ.17.93లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన గాంధీ**

**శేరిలింగంపల్లి,సిటీటైమ్స్:** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం లాంటిదని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్యచికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొనగా 33మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.17.93లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి బాధిత కుటుంబాలకి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా..సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ఆదుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాంబశివరావు, చంద్రిక ప్రసాద్ గౌడ్, కావూరి అనిల్,ఎల్లం నాయుడు,చిరుమూర్తి రాజు, సల్లావుద్దీన్ ,రాము, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.



## పేదప్రజలకు వరంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**కుత్బుల్లాపూర్,సిటీటైమ్స్:** పేద ప్రజలకు అత్యవసర సమయంలో వరంగా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ తెలిపారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చేరిన మహంకాళి కృష్ణకు రూ.57,500లు, తడకల మంజులకు రూ.60వేలు, కళ్లెం రవీందర్ గౌడ్ కు రూ.30వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. నియోజకవర్గ ప్రజలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా చాలా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ యాదవ్, నగేష్, మధుసూదన్, వెంకటేశ్వర్ రెడ్డి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులు ఎవరు ఆందోళన చెందవద్దు

**-కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,సిటీటైమ్స్:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు ఆహార భద్రత కార్డులు పంపిణీ చేస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా హాఫీజ్ పేట్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి హాఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతి ఒక్క రికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ యాదగిరి గౌడ్, కనకమామిడి నరందేర్ గౌడ్, సత్తార్, సయ్యద్ తహెర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా సైబరాబాద్ 7వ వార్షిక డ్యూటీ మీట్25 పోటీలు

**ప్రారంభించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి**

**శేరిలింగంపల్లి,సిటీటైమ్స్:** ఆరోగ్యకరమైన మనస్సు ఆరోగ్యకరమైన శరీరంలో ఉంటుందని అందుకోసం క్రీడలు దోహదం చేస్తాయని సీపీ అవినాష్ మొహంతి పేర్కొన్నారు. మంగళవారం సైబరాబాద్ 7వ వార్షిక డ్యూటీ మీట్ 2025ను సైబరాబాద్ పోలీస్ కమిషనర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి జోనల్ డీసీపీలతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బెలూన్లు పావురాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి ముందు, కమిషనర్ వివిధ జోన్ల నుండి వచ్చిన పోలీసు అథ్లెట్ల నుండి సెరిమోనియల్ సెల్యూట్ స్వీకరించి, 7వ వార్షిక క్రీడలు, ఆటల డ్యూటీ మీట్ 2025ను ప్రకటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, క్రీడలు, ఆటలలో పాల్గొన్న సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనమని అన్ని విభాగాల పోలీసు సిబ్బందిని ప్రోత్సహించారు. నడక, పరుగు, ఫుట్ బాల్ ఆడటం, టెన్నిస్, బ్యాడ్మింటన్, క్రికెట్, ఈత లేదా మరే ఇతర వ్యాయామమైనా రోజువారీ జీవితంలో శారీరక శ్రమను చేర్చుకోవడం ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మొత్తం శ్రేయస్సును కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ శారీరక శ్రమను వారి దినచర్యలో భాగం చేసుకోవాలని ఆయన నొక్కి చెప్పారు. స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతం చేయడానికి కనీసం ఒక కార్యక్రమంలోనైనా పాల్గొనాలని ఆయన సీనియర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సిపి ట్రాఫిక్ డి జోయెల్ డేవిస్, మాదాపూర్ డిసిపి డాక్టర్ వినీత్ జి, మేడ్చల్ డిసిపి ఎన్ కోటి రెడ్డి, బాలానగర్ డిసిపి కె సురేష్‌కుమార్, రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్, శంషాబాద్ డిసిపి రాజేష్, డిసిపి క్రైమ్స్ కె నరసింహ, ఉమెన్ అండ్ చిల్రన్ సేఫ్టీ వింగ్ డిసిపి సృజన కర్ణం, కె ప్రసాద్, సైబర్ క్రైమ్స్ డిసిపి శ్రీబాల,డిసిపి స్పెషల్ బ్రాంచ్ సాయి శ్రీ, ఎస్ శోభన్ కుమార్, సైబరాబాద్ సీఏఆర్ హెచ్ఆర్టీఎస్ డీసీపీ సంజీవ్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయిమనోహర్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ కె గుణశేఖర్, ఏడీసీపీలు, ఏసీపీలు, సీఏవో అకౌంట్స్ వెంకట్‌రెడ్డి, సీఏవో అడ్మిన్ గీత, జేఏవో సాయికుమార్, సీటీసీ వైద్యులు సుకుమార్, సరిత, సీఏఆర్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శన

**విజయవంతం చేయాలని ఎన్ వై అశోక్ పిలుపు**

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:** ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం నిజాంపేట్ లోని హనుమాన్ టెంపుల్ నుండి డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్దకు 50డప్పులతో ర్యాలీ తీసిన నిజాంపేట్ పలు బస్తీల మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులతో నిజాంపేట్ దళిత సంఘాల ఐక్యవేదిక చైర్మన్ మేకల నగేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎన్ వై అశోక్, ఎంజెఎఫ్ రాష్ట్ర సీనియర్ జర్నలిస్టు ముక్కెర్ల లాలయ్య, మహాజన వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మేకల నగేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 30ఏళ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అమలు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారికంగా దీనిని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ వర్గీకరణ అనేది ప్రజాస్వామికమైనటువంటి హక్కు అని మందకృష్ణ మాదిగ తన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చాలా గొప్పదని ఆయన కొనియాడారు. సీనియర్ జర్నలిస్ట్ ముక్కెర్ల లాలయ్య మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ అమలు చేయాలని కోరిందని కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీన్ని వెంటనే అధికారికంగా అమలు చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న యాత్రలను జిల్లాలలో మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. మేకల నగేష్ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమానికి వందలాదిగా తరలి వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్కి రాములు, సంజీవ, చంద్రయ్య, యాదయ్య, బాలకృష్ణ, ప్రేమాకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## లెనిన్ స్ఫూర్తిగా ప్రతిఒక్కరు ముందుకు సాగాలి

**- ఆర్ సాంబశివరావు**

**శేరిలింగంపల్లి,సిటీటైమ్స్:** కామ్రేడ్ లెనిన్ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలని ఆర్ సాంబశివరావు తెలిపారు. మంగళవారం 101వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం, గచ్చిబౌలిలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షులుగా అనిల్ (లైబ్రరీ ఇంచార్జ్ ) వహించాగా ముఖ్య అతిథిగా ఆర్ సాంబశివరావు (ట్రస్ట్ సభ్యులు )పాల్గొని మాట్లాడారు. కామ్రేడ్ లెనిన్ 1870ఏప్రిల్ 22న జన్మించారని, ఆయన పూర్తి పేరు వాళద్మిర్ ఇల్లిచ్ లెనిన్ అన్నారు. రష్యన్ విప్లవకారుడు, రాజకీయ సిద్ధాంత కర్త, బోల్షివిక్ పార్టీ నాయకలు, రష్యా విప్లవం సోవియేట్ యూనియన్ స్థాపన కీలక పాత్ర పోషించారు. విద్యా భ్యాసం కజాన్ విశ్వ విద్యాలయంలో న్యాయ శాస్త్రం చదవడం ప్రారంభించగా, విద్యార్థి నీరసనలో పాల్గొనడం వల్ల బహిష్కరించబడ్డాడు. విప్లవ కార్యకలాపాల వల్ల 1897లో సైబేరియాఖైదీగా ఉన్నారు. తర్వాత యూరప్ లో నివసిస్తూ రాజకీయ సిద్ధాంతాలను అభివృద్ధి చేశారు. బోల్షివిక్ పార్టీ నాయకత్వంలో 1903లో రష్యన్ సోషలిస్టు డెమోక్రటిక్ లేబర్ పార్టీని విభజించి బోల్షివిక్ పార్టీని స్థాపించారు. 1917 ప్రపంచ యుద్ధం, రష్యాలో తిరిగి ప్రవేశం 1917ఫిబ్రవరి విప్లవం తర్వాత జర్మనీ సహాయంతో రష్యా తిరిగి వచ్చారు. అక్టోబర్ విప్లవం లెనిన్ నాయకత్వనా బోల్షివిక్ అక్టోబర్ విప్లవం అధికారాన్ని స్వాధీనం చేసుకున్నారు. 1924జనవరి 21న మాస్కో సమీపంలోని గొర్కిలో మరణి నీచ్చారన్నారు. ఆయన విప్లవం కోసం కారల్ మార్క్ సిద్ధాంతాన్ని అమలు చేయడంలో విజయవంతం అయ్యారాని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని యువతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్వికె బాధ్యులు విజయ్ కుమార్, రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.




## కావ్య ఎవెన్యూ, నందనవనం కాలనీ అభివృద్ధికి కృషి

**సిసిరోడ్లు ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**నిజాంపేట్,సిటీటైమ్స్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కావ్య ఎవెన్యూ కాలనీ, నందనవనం కాలనీల అభివృద్ధికి కృషి చేస్తామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం కార్పొరేటర్ కొలన్ వీరందర్ రెడ్డితో కలసి కావ్య ఎవెన్యూ కాలనీ, నందనవనం కాలనీలలో ఏర్పాటు చేసిన రోడ్లను ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డివిజన్ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని డివిజన్ అభ్యున్నతికి ఎల్లప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి,ఎన్ఎంసి కార్పొటర్లు, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆగం పాండు,ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు రాజేందర్, సత్తి రెడ్డి, సీతారాం రెడ్డి, శంకర్, చౌదరీ, బాల్ రెడ్డి, నాగరాజు యాదవ్, రాము, జీతయ్య కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు మెంబర్లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



సిటీ టైమ్స్ తెలుగు దినపత్రిక city times






# పనీ – పాటా

పనీ–పాటా అనే నుడికారం ఊరికే పుట్టలేదు; శ్రామిక సంస్కృతిలో పని లేకుండా పాటా, పాట లేకుండా పనీ ఉండవు; అవి అన్యోన్యాలు. పాడుకుంటూ పనిచేస్తే పనిభారం తగ్గుతుందంటారు; అందుకే, ఆడుతు పాడుతు పనిచేస్తుంటే అలుపూసొలుపేమున్నదని ఓ సినీకవి అన్నాడు. అసలు పాట రూపంలో కవిత్వమే కానీ, అభినయ రూపంలో నృత్య, నాటకాలే కానీ, ఆమాటకొస్తే ఇతర కళారూపాలే కానీ పుట్టింది పనితోనేనని పండితులు తేల్చారు. వైయక్తిక, సామూహిక శ్రమలో భాగమైన శారీరక చర్యలను కళారూపాలు అంటిపెట్టుకునే ఉండేవన్నారు. పనినీ, పాటనూ విడదీసి చూడడం నాగరికత ముదిరిన తర్వాతే వచ్చింది. పాట అనేది పనిలేనప్పుడు పాడుకునే వ్యాపకమైంది. రానురాను పాటను పక్కన పెట్టి పనికి మాత్రమే పట్టం కట్టే స్థితికి దారితీసి; తాజాగా వారానికి 70 గంటలు పనిచేయాలని ఒకరంటే, కాదు 90 గంటలు పనిచేయాలని మరొకరు అనే వరకు వెళ్లింది. కొన్నిరోజులుగా ఇదే పెద్ద చర్చనీయాంశం.

మనిషితో సహా సమస్త జీవరాశితోనే పని కూడా పుట్టింది; అది కర్మగా మారి కర్మయోగంగా తాత్విక శిఖరానికీ చేరింది; దాంతోపాటు కలలూ, కన్నీళ్ళ చరిత్రనూ మూటగట్టింది. వేల సంవత్సరాల వెనకటి వేట–ఆహార సేకరణ జనాల జీవనంలోకి తొంగి చూస్తే, వారు వారానికి పదిహేను గంటలే పనిచేసేవారని మానవశాస్త్ర నిపుణులంటారు. వారిది మొరటుదనం, అజ్ఞానం మూర్తీభవించిన దుర్భర జీవితమని కొందరంటే; కాదు, ఆ తర్వాతి కాలానికి చెందిన వ్యవసాయ జీవనంతో పోల్చితే వేట–ఆహారసేకరణ జనాలది అత్యున్నత సంస్కృతికి చెందిన సంపన్న సమాజమనీ, తగినంత తీరిక ఉండడమే అందుకు కారణమనీ మరికొందరు అన్నారు.

ప్రకృతిని అధ్యయనం చేయడానికీ, చంద్రుడి వృద్ధిక్షయాలపై ఆధారపడిన కాలగణనాన్ని కూర్చడానికీ, కళారూపాల అభివృద్ధికీ ఆ తీరిక తోడ్పడిందనీ, వారే తొలి శాస్త్రవేత్తలూ, కళాకారులనీ – అప్పటి అనేక గుహా చిత్రాలు, కుడ్యచిత్రాల ఆధారంగా నిపుణులు నిరూపించారు. వ్యవసాయ జీవనం నుంచీ ఆ తీరిక అడుగంటి పారిశ్రామిక యుగానికి వచ్చేసరికి వారానికి 80 నుంచి 100 గంటలు పనిచేయవలసిన దుఃస్థితి దాపురించి, ఆ నిర్బంధ శ్రమకు వ్యతిరేకంగా ఉద్యమాలు తలెత్తడంతో వారానికి 40 గంటల పని ప్రామాణిక కొలమానంగా స్థిరపడిందని చరిత్ర చెబుతోంది.

నిజానికి పనీ–తీరికా అనేవి ఏదో ఒక నిర్ధారణకో, ఒకే ఒక్క నిర్వచనానికో అందని సంక్లిష్ట అనుభవాలు. ప్రతిసారీ పనిభారాన్ని దాని పరిమాణంతోనూ, గంటలతోనూ తూచలేం. ఇష్టంతో స్వచ్ఛందంగా చేసే పని అలాంటి కొలతలనూ, శ్రమనూ కూడా అధిగమిస్తుంది. నిర్బంధంగా విధించే పని తక్కువ పరిమాణంలో ఉండి, తక్కువ సమయాన్ని తీసుకునేదైనా భారంగానే తోస్తుంది. స్వతంత్రంగా కొయ్యపని చేసుకుంటూ అందులో కళాత్మకతనూ, తృప్తినీ ఆస్వాదించిన ఒక వడ్రంగి ఒక ఫ్యాక్టరీ కార్మికుడిగా మారడంతోనే వాటిని కోల్పోయి ఎలా నిరాసక్తంగా మారాడో కొడవటిగంటి కుటుంబరావు ఒక కథలో చిత్రిస్తారు. పనిగంటలు పెరిగితే ఉత్పాదకత పెరుగుతుందనుకోవడమూ సత్యదూరమేనని చెప్పి, ఐస్‌లాండ్, నెదర్లాండ్స్, డెన్మార్క్ లాంటి దేశాల అనుభవాన్ని ఉటంకించేవారూ ఉన్నారు. వారానికి 30–35 గంటల పనితోనే ఈ దేశాలు ఉత్పాదకత లోనూ, సంతోషభరిత జీవనంలోనూ అగ్రస్థానం వహించడాన్ని వారు ఉదాహరిస్తున్నారు.

పనీ–తీరికలలో ఏది ఎక్కువైనా జీవనశకటం ఒకవైపే ఒరిగిపోయి జీవితమే అస్తవ్యస్తమవుతుంది. జీవిక కోసమే మొత్తం సమయాన్ని వెచ్చిస్తే, జీవించడమే మరచిపోతామని ఒక సూక్తి. అన్నిటా సమతూకం పాటించడంలోనే సంతోష రహస్యం ఇమిడి ఉందన్నది మరొక ఉద్బోధ.

అందుకే, 'అతి సర్వత్ర వర్జయేత్' అన్నారు; అదే అన్ని సందర్భాలకూ వర్తించే సార్వకాలిక సూత్రం. నిజానికి పనికీ–తీరికకీ మధ్య అన్యోన్యతా, పరస్పరతా ఉన్నాయే తప్ప వైరుధ్యం లేదని, దేని విలువ దానిదేనని అనేవారూ ఉన్నారు. కుటుంబ సభ్యులతోనూ, విందు వినోదాలతోనూ ఆహ్లాదంగా గడిపే తీరిక సమయం పనిలో నిమగ్నతకూ, నాణ్యతకూ, ఉత్పాదకత పెరగడానికే తోడ్పడుతుందంటారు.

పనిలో ఇతర దేశాలతో పోటీ, అభివృద్ధీ అనేవి కొత్తగా వచ్చాయి. దేశాభివృద్ధిని కొత్తపుంతలు తొక్కించడానికి పని గంటలు పెంచాలనడం పూర్తిగా కొట్టిపారవేయవలసినదేమీ కాదు. కాకపోతే, ఇతర అనేకానేక దృష్టికోణాలను, వాస్తవాలను విస్మరించి ఏకపక్షంగా అలాంటి అభిప్రాయానికి రావడం వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువన్నది ఒక విమర్శ. అభివృద్ధిలో పోటీ పడవలసిందే కానీ, ఇక్కడి మానవవనరుల అందుబాటునూ, వాటి అభివృద్ధినీ కూడా పరిగణనలోకి తీసుకుని తగిన ప్రణాళికతో ముందుకు వెళ్లాలనే వాదన వినిపిస్తోంది.

వివిధ రంగాలలో ఇప్పటికే పెరిగిన పని భారం ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్యాలపై తీవ్ర దుష్ప్రభావం చూపుతోందనీ, అందువల్ల ఉత్పాదకత మందగిస్తోందనీ ఆయా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇంకోవైపు దేశంలో నిరుద్యోగం రేటు పెరుగుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. కనుక, పని గంటలను పెంచడం కన్నా పని చేసే చేతుల సంఖ్యను పెంచి పనిని పంచడమే అత్యుత్తమ పరిష్కారమనీ; అందుకు అవసర మైన అన్నిరకాల శిక్షణ సదుపాయాలనూ అభివృద్ధి చేయాలనే వాదన ముందుకు వస్తోంది.

పని నుంచి పాటను వేరు చేసినప్పుడు చిన్న పని కూడా పెనుభారమే అవుతుంది. పనికి పాటను జోడించడమే దానిని తేలికచేసే మార్గం. పనీ–పాటా కలిసినప్పుడు... పనే పాటవుతుంది!

# 'కనీస' చట్టబద్ధతే సంజీవని!



కాలచక్రంలో నెలలు, సంవత్సరాలు పరిగెడుతున్నాయి. కొన్ని రంగాలు రూపు రేఖలు గుర్తుపట్టలేనంతగా మారుతున్నాయి. కానీ, మార్పు లేనిదల్లా వ్యవసాయం మీద ఆధారపడిన రైతుల జీవితాలే. దేశానికి స్వాతంత్ర్యం లభించి 75 సంవత్సరాలు దాటిపోయినా, ఇంకా రైతులు తమ గోడు చెప్పుకోవడానికి రోడ్లపైకి వస్తున్నారు. ప్రాణాలకు తెగించి ఉద్యమిస్తున్నారు. ఇంతా చేసి రైతులు కోరుతున్నదేమీ అన్యాయమైన డిమాండ్లు కావు. ప్రభుత్వాలు నెరవేర్చగల సహేతుక డిమాండ్లే! ఆత్మగౌరవంతో జీవించడం ప్రజల ప్రాథమిక హక్కు. అప్పుల ఊబిలో నుంచి బయటపడేంత వరకూ రైతులకు ఆత్మగౌరవం లభించదు. రైతాంగం ఆత్మగౌరవంతో బతకాలంటే వారికి కనీస మద్దతు ధరలు లభించాల్సిందే. వాటికి చట్టబద్ధత కల్పించాల్సిందే.

2024 ఏడాది ప్రారంభంలో పంజాబ్ రైతులు మరో పోరాటానికి ఉద్యుక్తుల య్యారు. ఏడాది గడిచినా ఆ ఉద్యమాన్ని కొనసాగించడానికి గల కారణాలను విశ్లేషించి చూస్తే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అమానుష వైఖరి బహిర్గతమవుతుంది. దాదాపు మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి సంబంధించి మూడు నల్ల చట్టాలను తేవాలని ప్రతిపాదించడం, దానిపై అన్ని రాష్ట్రాల రైతాంగం ఢిల్లీలో చలికి, ఎండలకు, వానలకు తట్టుకొని చేసిన సుదీర్ఘ ఉద్యమం దరిమిలా కేంద్రం దిగొచ్చింది, ప్రతిపాదిత బిల్లుల్ని ఉప సంహరించుకుంది.

అయితే, ఆ సందర్భంగా రైతులకు చేసిన వాగ్దానాలను మాత్రం కేంద్రం నెరవేర్చలేదు. ప్రధానంగా కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనీ, రైతుల్ని అప్పుల ఊబిలోకి నెడుతున్న పంట రుణాలను మాఫీ చేయాలనీ రైతాంగం చేసిన డిమాండ్లను పరిశీలించి నిర్ణయం తీసుకొంటామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయ లేదు. దాంతో 2024 ఫిబ్రవరి 14 నుంచి పంజాబ్ రైతులు హరియాణా సరిహద్దుల్లోని శంభూ అంబాలా, అఖేరిజింద్ కూడళ్ల వద్ద బైఠాయించి ఉద్యమం నడుపుతున్నారు.

రైతుల డిమాండ్ల పరిష్కారానికి సహేతుక ముగింపు లభించాలన్న ఉద్దేశంతో రైతు నాయకుడు జగ్జీత్‌సింగ్ దల్లేవాల్ (నవంబర్ 26న) ఆమరణ దీక్ష మొదలు పెట్టాక, ఈ పోరాటానికి దేశ వ్యాప్త గుర్తింపు లభించింది. నిజానికి ఓ పోరాటాన్ని విరమింపజేసే సమయంలో ఇచ్చిన వాగ్దానాల్ని కేంద్రం నెరవేర్చకపోవడం, వాటిని నెరవేర్చాలన్న డిమాండ్‌తో రైతాంగం మరో పోరాటానికి దిగడం బహుశా చరిత్రలో ఇదే ప్రథమం కావొచ్చు.

## కనీస మద్దతు ధర ప్రాథమిక హక్కు లాంటిదే!

మూడేళ్ల క్రితం ఉపసంహరించుకున్న మూడు నల్ల చట్టాల్ని కేంద్రం మరో రూపంలో తీసుకురాబోతోం దన్న సంకేతాలతోనే పంజాబ్ రైతులు ఆందోళనకు దిగారు. "దేశానికి స్వాతంత్ర్యం లభించిన ఈ 75 సంవత్సరాలలో పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు లభించక, సాగు గిట్టుబాటు కాక, అప్పుల ఊబిలో చిక్కుకొని గత్యంతరం లేక, తమ జీవితం పట్ల తమకే విరక్తి కలిగి ఇప్పటికి 7 లక్షల మంది రైతులు బలవన్మరణాలకు పాల్పడ్డారు. నా ప్రాణం పోతే పోతుంది. కానీ ఆత్మహత్యలు చేసుకొన్న రైతుల జాబితాలోకి మరికొన్ని పేర్లు చేరకూడదు" అన్న 70 ఏళ్ల దల్లేవాల్ మాటలు వ్యవసాయరంగ వాస్తవ ముఖచిత్రాన్ని ప్రతిబింబిస్తాయి.

దేశానికి ఆహార భద్రత అందించే రైతులు ఇంకా ఆత్మహత్యలు చేసుకొనే దుఃస్థితి ఎందుకు ఉన్నదో పాలకులు ఆలోచించడం లేదు. గతంలో ఎదుర్కొన్న సమస్యలతో పాటు తాజాగా తెస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ సంస్కరణలు రైతుల పాలిట ఉరితాళ్లుగా మారనున్నాయి. పంట ఉత్పత్తుల మార్కెట్ కమిటీ (అగ్రి కల్చర్ ప్రొడ్యూస్ మార్కెట్ కమిటీ)లను రద్దు చేసి కాంట్రాక్టు సాగుకు పట్టం కట్టాలన్న కేంద్ర ప్రభుత్వ దుర్మార్గపు ప్రతిపాదనకు రైతాంగం ససేమిరా ఇష్టపడటం లేదు.

కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకురాదలిచిన సంస్కరణలకు సంబంధించి 2024లో విడుదల చేసిన ముసాయిదా పత్రంలో పేర్కొన్న అంశాలు దాదాపుగా అంతకుముందు విరమించుకొన్న వ్యవసాయ బిల్లుల్లోని అంశాలకు నకలుగా ఉన్నాయని రైతు సంఘాల నేతలు ఆరోపిస్తు న్నారు. అవి: 1. జాతీయ వ్యవసాయ మార్కెట్లను అన్ని రాష్ట్రాలలో ఏర్పాటు చేయడం; 2. ఒకే లైసెన్సు, ఒకే రిజిస్ట్రేషన్ వ్యవస్థ తీసుకు రావటం; 3. ఫీజు ఏకమొత్తంలో ఒకేసారి చెల్లింపు చేయటం;4. గిడ్డంగులు, కోల్డ్ స్టోరేజీలను ప్రత్యేక మార్కెట్లుగా గుర్తించడం; 5. ప్రైవేట్ ఎలక్ట్రానిక్ ట్రేడింగ్ వేదికల ఏర్పాటు... ఇలా పలు ప్రతిపా దనలను ముసాయిదా బిల్లులో చేర్చి, వాటిని రాష్ట్రాలపై రుద్దే ప్రయత్నం జరుగుతోందని రైతులు అనుమానిస్తున్నారు.


సాధారణంగా వ్యవసాయ రంగంలో కీలక నిర్ణయాలు తీసుకొనే ముందు రైతాంగ ప్రతినిధులతో చర్చించడం, వారిని భాగస్వాముల్ని చేయడం ఆనవాయితీగా వస్తోంది. కానీ, కేంద్రం ఆ సంప్రదాయాన్ని పాటించకపోవడాన్ని రైతు సంఘాలు తప్పు పడుతున్నాయి. తమకు అంగీకార యోగ్యం కాని నిర్ణయాలు చేయడం కోసమే కేంద్రం ఏక పక్షంగా వ్యవహరించిందని రైతులు ఆగ్రహంతో ఉన్నారు. రైతులు పండించే పంటలకు కనీస మద్దతు ధరలు ఆశించడం రాజ్యాంగంలో ప్రజలకు దఖలు పడిన ప్రాథమిక హక్కు లాంటిదేనని దల్లేవాల్ పేర్కొనడం దేశవ్యాప్త చర్చకు ఆస్కారం కల్పించింది.

## దేశవ్యాప్త డిమాండ్ కూడా అదే!

తాము పండించే పంటకు ఎంత ధర ఉండాలో నిర్ణయించుకొనే హక్కు ఎలాగూ రైతాంగానికి లేదు. కనీసం పండించే పంటకు ఎంత మొత్తం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)గా ఇస్తారో ముందుగా తెలుసుకోవాలను కోవడం అత్యాశేమీ కాదు కదా? కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం అంటే పంట ఉత్పత్తికి అయ్యే ఖర్చుతోపాటు లెక్క గట్టి ధరల్ని ప్రకటించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి గతంలో కొందరు సామాజిక కార్యకర్తలు హైకోర్టును, సుప్రీం కోర్టును ఆశ్రయించి కేంద్రానికి తగిన సూచనలు చేయాలని అభ్యర్థించారు. అయితే, ప్రజల జీవన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని... కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించలేమనీ, అలా చేస్తే నిత్యావసర వస్తువుల ధరలు అదుపు తప్పుతాయనీ సాకులు చెప్పి కేంద్ర ప్రభుత్వం న్యాయస్థానాలను తప్పుదారి పట్టించిందన్నది నిర్వివాదాంశం.

నిజానికి ఈ సమస్యను న్యాయస్థానాలు పరిష్కరించాలని ఆశించడం కూడా సముచితం కాదు. వ్యవసాయ ఉత్పత్తుల ధరల్ని నిర్ణయించే సీఏసీపీ (కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్)లో చైర్మన్ నుంచి సభ్యుల వరకూ అందరూ బ్యూరోక్రాట్లే. రైతాంగ ప్రతినిధులు ఉండరు. పేరుకు 'సీఏసీపీ' స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థగా కనిపిస్తుంది గానీ, దానిపై రాజకీయ ఒత్తిళ్లు ఉంటాయన్నది బహిరంగ రహస్యమే. సీఏసీపీ నిర్ణయించే కనీస మద్దతు ధరల విధానం ఆమోదయోగ్యం కాదని దశాబ్దాలుగా రైతాంగ సంస్థలు మొత్తుకొంటున్నా, కేంద్రంలో ఎవరు అధికారంలో వున్నా పరిస్థితిలో మార్పు రావడం లేదు. డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులే శిరోధార్యం అని ఎందరు చెప్పినా దానికి మొగ్గుచూపడం లేదు. పైగా, తాము అనుసరించే విధానాన్నే స్వామినాథన్ కమిషన్ సూచించిందనీ, ఆ ప్రకారం సాగు వ్యయంపై 50 శాతం జోడించి ఇస్తున్నా మనీ దాదాపు ఐదారేళ్ల నుంచి కేంద్రం బుకాయిస్తూనే ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కేంద్రంలో అనేక పార్టీల ప్రభుత్వాలు వచ్చాయి. ప్రతిపక్షంలో ఉండగా ఒకమాట, అధికారంలోకి వచ్చాక మరోమాట మాట్లాడ్డం జాతీయ రాజకీయ పార్టీలకు అలవాటుగా మారిన నేపథ్యంలోనే రైతాంగ సమస్యలు నేటికీ రావణ కాష్టంగా రగులుతూనే ఉన్నాయి. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే అన్న దాతలతో తక్షణం చర్చలు జరపాలి (ఎట్టకేలకు ఫిబ్రవరి 14న చర్చలకు ఆహ్వానించింది). 'మార్కెటింగ్ ఫ్రేమ్‌వర్క్' పేరుతో తెచ్చిన ముసాయిదాను ఉపసంహరించుకోవాలి. రైతాంగం కోరు తున్నట్లు పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించటం ఒక్కటే దేశ రైతాంగానికి సంజీవనిగా పని చేయగలుగుతుంది.

# అన్యమతస్థులతో అన్యోన్య బంధం



భిన్న మతాలకు చెందినవారు శాంతి సామరస్యాలతో కలసికట్టుగా జీవించేలా చేయడమెలా? ఇది, ఆధునిక ప్రపంచం ఎదుర్కొంటున్న మహా సవాళ్లలో ప్రధానమైనది. మత సంబంధమైన అధిక సంఖ్యాక వాదం ప్రాతిపదికన పశ్చిమాసియా, దక్షిణాసియాలలో జాతి-రాజ్యాల ఏర్పాటు, ఐరోపా, ఉత్తర అమెరికా దేశాలకు క్రైస్తవేతరుల వలసలు తీవ్ర కలహాలు, తరచు హింసాత్మక ఘర్షణలకు కారణమయ్యాయి. దురహంకారం, ఆధిక్యతా భావన పదే పదే సహనం, పరస్పర అవగాహనపై విజయం సాధిస్తున్నాయి.

భిన్న మతాల మధ్య మరింత అవగాహనను పెంపొందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అమెరికా విద్వజ్జుడు థామస్ ఆల్బెర్ట్ హోవార్డ్ తన పుస్తకం 'The Faith of Others : A History of Interreligious Dialogue'లో ప్రేరణాత్మకంగా స్పష్టపరిచారు. హోవార్డ్ పుస్తకం ప్రధానంగా క్రైస్తవంపై దృష్టిని కేంద్రీకరించింది. క్రైస్తవ ధర్మశాస్త్రజ్ఞులు ఒకప్పుడు తమ మతమే నిజమైన మతమని సునిశ్చితంగా విశ్వసించేవారు. ఆ విషయమై గట్టిగా వాదించేవారు. ఇరవయో శతాబ్దంలో ఈ ధోరణి క్రమంగా మారింది. ఆధ్యాత్మిక అహంకారానికి పేరుబడిన రోమన్ కేథలిక్ చర్చ్ 1960లలో ఇతర మతాలను అంగీకరించడం ప్రారంభించింది. 1964లో పోప్ జారీ చేసిన ఒక ఆదేశంలో 'వివిధ క్రైస్తవేతర మతాల నైతిక, ఆధ్యాత్మిక విలువలను గుర్తించి, గౌరవించాలని' పేర్కొన్నారు.

మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించి, ప్రోత్సహించిన ఇద్దరు ప్రముఖ భారతీయుల గురించి హోవార్డ్ తన పుస్తకంలో విపులంగా రాశారు. వారిలో మొదటి వ్యక్తి మొగల్ చక్రవర్తి అక్బర్. 1952లో ప్రముఖ చరిత్రకారుడు మఖన్‌లాల్ రాయచౌధురి రాసిన 'దీన్ ఇ ఇలాహి : అక్బర్ మతం' అనే పుస్తకం ఆధారంగా అక్బర్ గురించి హోవార్డ్ రాశాడు. ఆయన ఉటంకించిన ఆ చక్రవర్తి లేఖ ఒకటి నన్ను బాగా చకితుడిని చేసింది. తన సమకాలికుడు అయిన స్పెయిన్ రాజు రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖ అది. యూదులు, ముస్లింలను స్పెయిన్ నుంచి బహిష్కరించిన తరువాత ఆ యూరోపియన్ దేశంలో కేథలిక్ క్రైస్తవ మత విశ్వాసాలు, సిద్ధాంతాలలో సంకుచితత్వం పెరగసాగింది. భారత్ నుంచి స్పెయిన్ నేర్చుకోవాలని రెండవ ఫిలిప్‌కు రాసిన లేఖలో అక్బర్ సూచించాడు. 'ఇక్కడ తాను పుట్టి పెరిగిన, జ్ఞానార్జనకు, స్వీయ జీవన రీతులకు ఆలంబనగా ఉన్న మతాన్ని అనుసరించడంలో కారణాల గురించి ఎవరూ విచారణశీలురు కారు. ప్రతి ఒక్కరూ తమ స్వీయ మత మార్గంలో నడుస్తారు. తద్వారా మానవ మేధ ఉత్కృష్ట లక్ష్యమైన సత్యాన్ని తెలుసుకొనే సాధ్యాసాధ్యాలనుంచి తమకు తాము మినహాయింపబడతారు. ఈ కారణంగా మేము మా దేశంలో అన్ని మతాల ఆచార్యులు, విద్వాంసుల సదస్సులు నిర్వహించి, వారి సునిశితమైన చర్చలు, వివేకదాయక ప్రవచనాలు, ఉజ్వల ఆశంసల నుంచి జ్ఞానవంతులమవుతుంటాము'.

మతాల మధ్య సంభాషణను ప్రతిపాదించిన రెండవ మహోన్నత భారతీయుడు స్వామి వివేకానంద. అక్బర్‌కు కొన్ని శతాబ్దాల తరువాత జీవించిన వివేకానంద గురించి హోవార్డ్ సుదీర్ఘంగా రాశారు. 1893లో షికాగోలో జరిగిన సర్వ మత ప్రతినిధి సభలో వివేకానంద ప్రసంగానికి ప్రాధాన్యమిచ్చారు. తొలుత ఆ సభ లక్ష్యాలను ప్రస్తావించి వివేకానంద ప్రసంగ భాగాలను ఉటంకించారు. వాటిలో మొదటిది : 'సకల ప్రపంచానికి సహనాన్ని, విశ్వజనీనతను బోధించే ఒక శ్రేష్ఠమైన మతానికి చెందినవాడినని నా గురించి చెప్పుకోవడం నాకు ఎంతో గర్వంగా ఉంది. విశ్వ విశాలమైన సహనాన్నే కాక, మేము సమస్త మతాలూ సత్యమైనవే అని ఆమోదిస్తాము. ఈ సమస్త ధాత్రిపైన అసహనానికీ, హింసకు గురి అయిన అన్ని మతాల వారినీ, అన్ని దేశాలకు చెందిన వారిని, వారు శరణార్థులై వచ్చినప్పుడు ఆదరించి, వారికి భద్రత కలిపించిన ఉదారమయమైన మతం మాది అని చెప్పుకోవడానికి నేను గర్విస్తున్నాను'. రెండో ఉటంకింపు మరింత ముఖ్యమైనది: 'మత వైషమ్యం, అంధ విశ్వాసం. దీని భయంకర ప్రవృత్తి అయిన మత విద్వేష మాత్సర్యం ఈ సుందరమైన ధరిత్రిని ఎంతకాలంగానో అంటి పెట్టుకొని ఉండనే ఉన్నాయి. ఇవాళ ఉదయం ఈ మత మహాసభ గౌరవార్థం మోగిన ఘంటా నాదం అన్నిరకాల మత మూర్ఖత్వాన్ని, మత పరమైన హింసా పరత్వాన్ని కత్తితోనో లేదా కలంతోనో సాగించే మత దౌర్జన్యాన్ని, ఒక గమ్యాన్ని ఆశించి గమించే వారి మధ్య వైమనస్యాన్ని తుదముట్టించే మృత్యుఘంటిక అవుతుందని ఆశిద్దాం'.

మహాత్మాగాంధీని కదాచిత్తుగా హోవార్డ్ ప్రస్తావించారు. ఆయన మత చింతనను లోతుగా పరామర్శించలేదు. వాస్తవానికి గాంధీ ఒక మత బహుళత్వ వాది. అక్బర్, వివేకానంద కంటే మరింత ప్రగాఢమైన, మౌలికంగా భిన్నమైన మత చింతకుడు. హిందూయేతర మతాలతో ఆయన తన సంభాషణను సాగించడమే కాదు ఒక సామాజిక కార్యక్రమంగా కూడా దాన్ని ఆచరించారు. దక్షిణాఫ్రికాలోను భారత్‌లోను ఆయన నిర్వహించిన సత్యాగ్రహాలు సమస్త ప్రపంచ మతాలకు చెందిన వారిని తమ ప్రభావశీల పరిధిలోకి తీసుకురావడానికి ప్రయత్నించాయి. ఆయన ఆశ్రమాలలో భిన్న మతాలకు చెందినవారు ఉండేవారు. నిరంతరం సన్నిహితంగా, పరస్పర గౌరవాదరాలతో కలసిమెలసి ఉండేవారు. గాంధీ ఆశ్రమాలలో రోజూ జరిగే సర్వ మత ప్రార్థనా సమావేశంలో భిన్న మతాల పవిత్ర గ్రంథాల నుంచి గీతాలు, శ్లోకాలు, సూక్తులు చదివేవారు, గానం చేసేవారు. ఇదొక వినూత్న, మత అనుష్ఠానం. యుద్ధాలతో సంక్షుభితమవుతున్న నేటి ప్రపంచానికి ఆ మానవీయ మతాచరణ ఉపయుక్తత ఎంతో ఉంది.

నాస్తికుల వలే కాకుండా మానవ అవగాహనాశక్తికి అతీతమైన ఒక సర్వోన్నత శక్తి, ఒక ఉత్కృష్ట స్ఫూర్తి ఉందని గాంధీ అంగీకరించేవారు. మత విశ్వాసుల వలే కాకుండా తన మతమే భగవంతుడికి ఒక ప్రత్యేక, ఉన్నతోన్నతమైన బాట నిర్మించిందని గాంధీ ఎన్నడూ విశ్వసించలేదు. 1924లో 'భగవంతుడు ఒక్కడే' అన్న వ్యాసంలో ఆయన ఇలా పేర్కొన్నారు: భారతావని నుంచి ఇస్లాం, క్రైస్తవంను తొలగించాలని హిందువులు ఆశించడం ఒక పనికిమాలిన విషయం, అదొక వ్యర్థ వ్యవహారం మాత్రమే అవుతుంది.. అలాగే ముస్లింలు తాము విశ్వసించే ఇస్లాం మాత్రమే ఈ ప్రపంచాన్ని ఏలాలని కోరుకోవడమూ వ్యర్థమే... సత్యం ఏ ఒక్క మతం, ఏ ఒక్క మత గ్రంథం సొంత సొత్తుకాదు. అటువంటి సంకుచితత్వాలను తిరస్కరించిన ఉదాత్తుడు కనుకనే మత మార్పిడులను ఏ మతస్థుడు చేపట్టినా దాని ప్రయోజనాన్ని గాంధీ సంశయించేవారు. 'మిషనరీ కార్యకలాపాల మూల కారణంలో తాము విశ్వసించే మతం తమకే కాదు యావత్ప్రపంచానికి నిజమైనది, ఏకైక మోక్ష ప్రదాయిని' అన్న భావన ఉంటుంది. అయితే భగవంతుడు లక్షలాది మార్గాలలో మనకు సామీప్యంలో ఉన్నాడనేదే సత్యం. దీన్ని మనం అర్థం చేసుకోలేకపోతున్నాం. ఈ దృష్ట్యా మిషనరీ కార్యకలాపాలలో నిజమైన వినయం అనేది కొరవడింది. తన గురించి గాంధీ ఇలా చెప్పుకున్నారు: 'ఒక ఆదివాసీ కంటే నేను ఆధ్యాత్మికంగా సమున్నతుడిననే భావన నాకు లేదు. ఆధ్యాత్మిక ఆధిక్యతా భావం చాలా ప్రమాదకరమైనది'. తన సొంత మతానితో పాటు ఇతర మతాలనూ గౌరవించడం, భిన్న మతాల ప్రజలతో స్నేహపూరితంగా ఉండడం అనేది కేవలం గాంధీ వ్యక్తిగత అభీష్టం కాదు అదొక రాజకీయ అనివార్యత కూడా. 1941లో కాంగ్రెస్ సభ్యులు ప్రతి ఒక్కరూ అనుసరించి తీరవల్సిన 'నిర్మాణ కార్యక్రమం' నొకదాన్ని గాంధీ ప్రతిపాదించారు. ఒక చిన్న పుస్తకంలో దాన్ని వివరించారు. ఆ పుస్తకంలో ఆయన ప్రస్తావించిన అంశాలలో అస్పృశ్యత రద్దు, ఖాదీ ప్రచారం, మహిళాభ్యున్నతి, ఆర్థిక సమానత్వాన్ని సాధించడం మొదలైనవి ఉన్నాయి. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే ఈ నిర్మాణ కార్యక్రమంలో మొదటి ప్రాథమికాంశం 'మత సమైక్యత. మత సామరస్యాన్ని సాధించేందుకు మొట్టమొదటి ఆవశ్యకం ప్రతి కాంగ్రెస్‌వాది తన మతం ఏమైనప్పటికీ హిందూ, ముస్లిం, క్రైస్తవ, జోరాష్ట్రియన్ మతాల ప్రతినిధిగా భాసించాలి. భారత్‌లోని కోట్లాది ప్రజల అస్తిత్వంతో మమేకమవ్వాలి. ప్రతి హిందువు, హిందూయేతరుడు ఆ విధంగా ప్రవర్తించాలి. ఇందుకు ప్రతి కాంగ్రెస్‌వాది తన వ్యక్తిగత స్నేహ సంబంధాలలో తన సొంత మతస్థులతో పాటు అన్య మతస్థులను కూడా విధిగా భాగస్వాములుగా చేసుకోవాలి. తన సొంత మతం పట్ల చూపుతున్న గౌరవాన్నే ఇతర మతాల పట్ల కూడా చూపాలి.

ఇది గాంధీ సునిశ్చిత విశ్వాసం. దాన్ని ఆయన అంతః ప్రేరణ, చిత్తశుద్ధితో అనుష్ఠానించారు. ఆయన స్నేహితులు, సహచరులలో హిందువులు కానివారు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి జాబితాను చూడండి. ముస్లింలు: అబ్దుల్ కదెర్ బావాజీర్, ఎ.ఎమ్. సచాలియా, అబుల్ కలామ్ ఆజాద్, జకీర్ హుస్సేన్, అసఫ్ అలీ, రైహ్నా త్యాబ్జీ; క్రైస్తవులు: జోసయ్య ఓల్డ్ ఫీల్డ్, జోసెఫ్ డోక్, సిఎఫ్ ఆండ్రూస్, జె.సి. కుమారప్ప; మరియెల్ లెస్టర్, రాజ్ కుమారి అమృత్ కౌర్; పార్శీలు: దాదా భాయి నౌరోజీ, జీవాన్జీ రుస్తోమ్జీ, ఖుర్షీద్ నౌరోజీ; యూదులు: హెర్మన్ కాలెన్‌బాఖ్, సోంజా షెల్సిన్, హెన్రీ పోలక్, ఎల్‌డబ్ల్యు రిట్స్; జైనులు: ప్రాణ్ జీవన్ మెహతా, రాయిచంద్; నాస్తికులు: గోరా (గోపరాజు రామచంద్రరావు).

హిందూ పాకిస్థాన్‌ను సృష్టించడానికి ఆరాటపడుతున్న హిందుత్వ సంపూర్ణ పెత్తనం చెలాయించలేకపోతున్నప్పటికీ క్రమంగా ప్రబలమవుతోంది. గాంధీ ప్రబోధించిన, ఆచరించిన మత సమైక్యతా మార్గ స్ఫూర్తిని భారతీయులు పునరుద్ధరించుకోవలసిన అవసరమున్నది. ఇది వారి తక్షణ కర్తవ్యం. మతం పేరిట సొంత దేశాన్ని సాధించుకున్న పాకిస్థానీయులు ఇస్లామిక్ మెజారిటేరియనిజంకు ప్రాధాన్యమివ్వడం ద్వారా మరింత శాంతి కాముకులు అయ్యారా? కనీసం మరింత సంపద్వంతులూ కాలేకపోయారు. శ్రీలంకలోనూ బౌద్ధుల ఆధిపత్య వాదం శాంతి సామరస్యాలకు దారితీయలేదు. ఈ వాస్తవాలను దృష్టిలో ఉంచుకుని రాజకీయవేత్తలే కాదు సామాన్య పౌరులు సైతం అన్య మతాల వారితో స్నేహ సంబంధాలను పెంపొందించుకోవడం మన ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం సమున్నత విలువలు, సంప్రదాయాల పునరుద్ధరణకు తప్పనిసరైన తొలి అడుగు అవగలదు.





# ఎవరెవరికి ఎంతెంత ముట్టింది...!

**గతేడాది స్నేహా కంపెనీ ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని చెప్పి.. ఇప్పుడు లేదంటారా?**

**ఎవరి ప్రయోజనాలు కాపాడేందుకు పెద్దమందడి రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు**

**ఆక్రమణ లేకపోతే అప్పుడు ఎందుకు నోటీసులు ఇచ్చారు..**

**మచ్చిక చేసుకునేందుకా? మామూళ్లు దండుకునేందుకా?**

**గతంలో స్నేహా కంపెనీ పెట్టిన కేసు కోసం నేడు కోర్టుకు హాజరయ్యాను**

**ఎన్ని కేసులు పెట్టినా.. ప్రజాపాలన ఫలాలు ప్రజలకు అందించేందుకు బెదిరేది లేదు**

**బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**పెద్దమందడి సిటి టైమ్స్ జనవరి 21:** గతేడాది స్నేహా కంపెనీ ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని చెప్పి.. ఇప్పుడు లేదంటారా అని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ మండల రెవెన్యూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ అందుబాటులో లేకపోవటంతో గిర్దావరితో మాట్లాడిన అనంతరం మీడియాతో మాట్లాడారు ఎవరి ప్రయోజనాలు కాపాడేందుకు పెద్దమందడి రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారో అర్థం కావడం లేదని, ఆక్రమణ లేకపోతే అప్పుడు ఎందుకు నోటీసులు ఇచ్చారు.. మచ్చిక చేసుకునేందుకా? మామూళ్లు దండుకునేందుకా? అని ప్రశ్నించారు.నిబంధనలు ఉల్లంఘిస్తున్నా.. మాలాంటి వారు అడ్డుకుంటున్నా చర్యలు తీసుకోవడానికి ఎందుకు జంకుతున్నారని, సర్వే నెంబర్ 22/1 హద్దులు కంపెనీ ప్రతినిధులు చెప్పినట్లు నిర్ణయించడం సిగ్గుచేటని, డబ్బులు పడేస్తే తప్పు ఒప్పవుతుందా? అని నిలదీశారు.రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వ్యవహారంపై స్పందించాలని, కాంగ్రెస్ ప్రజాపాలనలో ఇలాంటి దుర్మార్గాలకు చోటు ఉండదని నిరూపించాలని కోరారు.ఉన్నతాధికారుల సమక్షంలో 22 సర్వే నెంబరుపై పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా సర్వే నిర్వహించాలని, కంపెనీ ఆక్రమణ లేకపోతే గతేడాది ఎవరి ప్రయోజనాల కోసం రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారో తేల్చాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఆక్రమించుకుందని తేలితే.. ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని భూమి లేని నిరుపేదలకు పంచాలని ప్రభుత్వాన్ని కోరారు. విషయం తేలేవరకు, కంపెనీ నిబంధనల ఉల్లంఘనకు అడ్డుకట్ట పడే వరకు బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్నామని గతంలో అనేక అక్రమ కేసులు పెట్టారని, ఈరోజు కూడా స్నేహా కంపెనీ పెట్టిన కేసు కోసం కోర్టుకు హాజరయ్యానని, ఎన్ని కేసులు పెట్టినా.. ప్రజాపాలన ఫలాలు ప్రజలకు అందించేందుకు బెదిరేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, మండల అధ్యక్షుడు అన్నెల రమేష్ సాగర్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్ గౌడ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, నాయకులు దేవర శివ, గౌతమ్ శంకర్, రామన్ గౌడ్, నాగరాజు యాదవ్, వసంత చారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం

**అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు ఖాయం**

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:** ప్రజా సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వం లక్ష్యమని, అర్హులైన అందరికి ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఇందిరమ్మ సభలను వినియోగించుకోవాలని, వార్డు సభల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగస్వామ్యమై అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇందిరమ్మ సభ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరిగే వార్డు సభల్లో అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా తదితర పథకాలు అందేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ పట్టణ గ్రామ సభలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి వార్డ్ కార్యాలయంలో 26వరకు నిర్వహించే సభలను వినియోగించుకొని రేషన్ కార్డుల, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు.. అర్హు లైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని,ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు చేయని వారు గ్రామాల్లో 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 75గజాల స్థలం ఉన్న ప్రతీ ఒక్కరికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ.5లక్షలు ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేషన్ కార్డుల జారీపై కీలక ప్రకటన చేసారని, జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందవద్దని, ఇందిరమ్మ సభల్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, నాయకులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముస్రాఫ్, రెహ్మాన్, రాజు, కిట్టు, నరేష్, ప్రభు, మెయిన్, శ్రీనివాస్ గౌడ్, అంజద్, ఖాజా, ముక్తార్, మణికప్ప, రాజేష్, శంకర్ మహిళలు శిశిరేఖ, అనిత, లక్ష్మీ, శ్రీజ రెడ్డి, ప్రేమ, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



## 26న జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి...

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ జనవరి 21:** మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై అన్ని శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గణతంత్ర వేడుకలను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులకు బాధ్యతలను అప్పగించారు. గణతంత్ర దినోత్సవం రోజున బందోబస్తు, ఫ్లాగ్ మార్చ్, ఓపెన్టాప్ జీప్ ఏర్పాట్లు జిల్లా పోలీస్ శాఖకు అప్పగించారు. స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం, ప్రోటోకాల్, ముఖ్య అతిథులకు ఆహ్వానం ఆర్డీవో కు అప్పగించారు. భారీకేడింగ్, స్టాల్స్, డయాస్ ఏర్పాట్లను రోడ్లు భవనాల శాఖకు అప్పగించారు. వివిధ శాఖలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను శకటాల ప్రదర్శన ఏర్పాట్లు చేయాలని, అదేవిధంగా స్టాల్స్ ఏర్పాట్లు సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, జెడ్పి సీఈఓ యాదయ్య, ఏమో భాను ప్రకాష్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డి ఆర్ డి ఓ ఉమాదేవి, ఇతర ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల పేరుతో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం...

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా పెద్దిరాజు...**



**వనపర్తి టౌన్ సిటి టైమ్స్ జనవరి 21:** ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డుల జాబితా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రైతు భరోసాల లబ్ధిదారుల ప్రకటన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం నేటి నుండి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభలు మరియు వార్డు సభలు కాంగ్రెస్ పార్టీ సమావేశాలను తలపించే విధంగా ఉన్నాయని ఎక్కడ కూడా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు తీవ్రంగా విమర్శించారు. వనపర్తి మండలంలోని చిట్యాల గ్రామపంచాయతీ గా ఉందని 2743 ఓటర్లు 4000 పైచిలుకు జనాభా కలిగిన గ్రామంలో కేవలం 24 రేషన్ కార్డులను సివిల్ సప్లై,రెవెన్యూ విభాగం ఎంపిక చేసి సర్వే నిర్వహించడం జరిగిందని తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులకై వందలాది కుటుంబాలు నిరీక్షణ చేస్తున్నారని, రైతు కూలీలకు 15వేలు ఆత్మీయ భరోసానిస్తానన్న కాంగ్రెస్ షరతుల పేరుతో 747 ఉపాధి హామీ జాబ్ కార్డులు కలిగి ఉంటే కేవలం 44 మందిని అర్హులుగా గుర్తించారని ఇందిరమ్మ ఇళ్లకు ప్రజాపాలన సందర్భంగా 862 మంది దరఖాస్తు చేసుకుంటే వాటిలో కేవలం 64 మంది తమకు నచ్చిన వారిని ఎంపిక చేశారని నాలుగు పథకాలకు పూర్తి జాబితా ఎందుకు విడుదల చేయలేదని ప్రజలు ప్రశ్నిస్తే మొదటి విడత రెండో విడత మూడో విడత అని సమాధానం దాటవేస్తున్నారని గ్రామ సభలలో మహిళలు రైతులు మహాలక్ష్మి పథకంలో 2500 కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం వృద్ధులకు 4000 ఆసరా పెన్షన్ పై నిలదీస్తున్నారని ఏ గ్రామంలో కూడా 100% రుణమాఫీ కాలేదని ఆరు గ్యారెంటీ ల మాటున 421 అబద్ధపు హామీలకు ఎగిరెగిరి కాంగ్రెస్కు ఓట్లు వేసిన ప్రజలు రాబోయే స్థానిక ఎన్నికల్లో వెంటపడి తరుముతారని కాంగ్రెస్ పార్టీకి ఘోర పరాభవం తప్పదని చెప్పారు.



## నిజమైన పేదలకు న్యాయం చేయండి

- **పార్టీలు కాదు అర్హతలు చూసి జాబితాలో చేర్చండి**
- **మంజూరులో ఎక్కడా అవినీతి జరగకుండా చూడండి**
- **అధికారులు, ఇందిరమ్మ కమిటీలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సూచన**

**సిటీ టైమ్స్ రాజాపూర్, జనవరి 21:** రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ప్రభుత్వం పెట్టిన నిబంధనలను కాకుండా, ప్రజల పరిస్థితులను చూసి నిర్ణయం తీసుకోవాలని అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులకు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎన్నికల సమయంలో ఇళ్లు, రేషన్ కార్డుల విషయంలో హామీలను ఇచ్చి మోసం చేసారని, అయితే తమ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి ఎవరికి ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వాలనే నిర్ణయాన్ని తీసుకొనే అధికారాన్ని ప్రజలకే అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలోని బాలానగర్ మండలం పెద్దాయపల్లి, గుండేడ్, రాజాపూర్ మండలంలోని కుతినేపల్లి, బోడగుట్ట తాండా, చెన్నవెల్లి, రంగారెడ్డి గూడ, నవాబుపేట మండలంలోని రేకుల చౌడాపూర్, ఊరంచుతాండా గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొని ప్రసంగించారు. ఇదివరకు వచ్చిన జాబితాల్లో పేర్లు ఉన్నవారికి మాత్రమే ఇళ్లు, రేషన్ కార్డులు వస్తాయని కొంత మంది చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని అనిరుధ్ రెడ్డి చెప్పారు. అయితే అర్హత ఉండి కూడా ఇళ్లు, రేషన్ కార్డులు రాని వారి పేర్లను జాబితాలో చేర్చేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నారని చెప్పారు. అధికారులు రూపొందించిన జాబితాల్లో తమ పేర్లు లేవని ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదన్నారు. అర్హత కలిగిన వారందరి పేర్లను గ్రామ సభ ద్వారా జాబితాలోకి చేర్చిన తర్వాత గ్రామ సభ ఆమోదంతో ఆ జాబితాలను జిల్లా కలెక్టర్ కు, ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలిపారు. గ్రామ సభ ఆమోదించిన జాబితాలను పంచాయితీ కార్యాలయాలలో అందుబాటులో పెడతామన్నారు. గ్రామ సభ జరిగిన సమయంలో అర్హత కలిగిన గ్రామస్తులు ఎవరైనా దూర ప్రాంతాలకు వెళ్లి గైర్హాజర్ అయితే అలాంటి వారి పేర్లను కూడా జాబితాలో వచ్చేలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చూసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో బూటకపు జాబితాలను తీసుకొచ్చి వాటిని చూపించి ఓట్లు వేయమని అడిగేవారని, ఎన్నికల తర్వాత ఆ హామీలను తుంగలో తొక్కేవారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం గ్రామ సభలు పెట్టి మరీ ఇళ్లు, రేషన్ కార్డులు ఇస్తోందన్నారు. ఇళ్లు, రేషన్ కార్డుల మంజూరులో పార్టీలను చూడకూడదని, కేవలం పేదరికాన్ని మాత్రమే చూడాలని హితవు చెప్పారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రతి ఇంటి వద్దకు వెళ్లి వారి ఇళ్ల పరిస్థితులను పరిశీలించి అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి సాయం చేయాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఇళ్లు కూలిపోయిన వారికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ తర్వాత రేకుల ఇళ్లలో ఉన్న వారికి మంజూరు చేయాలని అనిరుధ్ రెడ్డి సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదివేలు ఇస్తే మీ పేరు రాస్తామనే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు అలా జరగదన్నారు. ఎక్కడైనా అలాంటి అవినీతి జరిగిందని తన దృష్టికి వస్తే మాత్రం తాను కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరికి కూడా ఒక్క రుపాయి కూడా ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేసారు. అధికారులు కూడా నిబంధనలను మాత్రమే చూడకుండా గ్రామాలలో ఉండే ప్రజల పరిస్థితులను చూసి నిర్ణయాలు తీసుకోవాలని, నిజమైన పేదలకు న్యాయం చేయాలని కోరారు. అర్హత కలిగిన వారందరికీ రేషన్ కార్డులు వచ్చేలా చూడాలన్నారు. గ్రామస్తులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కూడా అధికారులకు సహకరించాలని అనిరుధ్ రెడ్డి కోరారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**పాలకుర్తి, జనవరి 21, (సిటీ టైమ్స్):** పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామానికి చెందిన వరంగల్ నివాసి అయినటువంటి గోపగాని వీరన్న తండ్రి పేరు మల్లయ్య అకస్మాత్తుగా చనిపోవడం జరిగింది. ఇది తెలిసిన ప్రగతి పరపతి సంఘం సభ్యులు నిరుపేద కుటుంబానికి చెందిన వారి పరిస్థితిని చూసి పదివేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మొలుగూరి యాకన్న గౌడ్, అధ్యక్షులు అరకాల వెంకన్న, ప్రధాన కార్యదర్శి, బోడిగ యాకన్న, ఉపాధ్యక్షులు నోముల శ్రీనివాస్, కోశాధికారి ఏనుగ యాకన్న, మొలుగూరి కొమురయ్య, వెంకన్న, జోగు శ్రీశైలం, భోజయ్య గోపగాని కందిక అంజయ్య మరియు గౌరవ సభ్యులు పాల్గొన్నారు.



## ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని కౌన్సిలర్ నవీన్ రెడ్డి ని సన్మానించిన బీజేపీ నాయకులు

**కొత్తకోట సిటీ టైమ్స్ జనవరి 21:** కొత్తకోట తాజా మాజీ అధ్యక్షులు.. 7వ వార్డు కౌన్సిలర్నవీన్ కుమార్ రెడ్డి. ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరై సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమ్ము సురేష్, శ్రీకాంత్ యాదవ్, మూలమల్ల అశోక్, నరసింహా రెడ్డి, వెంకటేష్ యాదవ్, వివేక్, హరి గౌడ్, రాజు, ప్రశాంత్,హిందూవాహిని కార్యకర్తలు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో సిపిఎం నాయకు డుమృతి

**ఎర్ర జెండా కప్పి నివాళులర్పించిన సిపిఎం.**



**పాలకుర్తి, జనవరి 21 (సిటీ టైమ్స్):** పాలకుర్తి మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన మోత్కుపల్లి ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో వారి భౌతికాయం మీద ఎర్ర జెండా కప్పి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఎల్లయ్య మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచిపుల భూపోరాటంలో వారు కీలకపాత్ర పోషించారని వారి పాత్ర మరువలేని ది అన్నారు. సిపిఎం నాయకులు ప్రజా ఉద్యమ నాయకులు కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని ప్రోత్సహించేవారు అని. భూ పోరాటం. భూస్వామ్య భావ జనానికి వ్యతిరేకంగా అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించేవారు అని. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్, బాణాల వెంకన్న, శాఖ కార్యదర్శి కాకర్ల ప్రవీణ్, సోమ నరసయ్య, ఐలయ్య, సోమయ్య, మల్లయ్య, బిక్షపతి,దర్గయ్య, సోమక్క, యాకమ్మ,బుచ్చమ్మ, మాధవి, ఇద్దామా, యాదమ్మ, రమేష్,బాబు తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు భద్రతలో కుటుంబం పాత్ర కీలకం...

**మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి...**

**కార్లు. ఇతర వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి..**

**ఒక్క రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మానసికంగా, ఆర్థికంగా,శారీరకంగా కృంగదీస్తుంది...**

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ జనవరి 21:** రోడ్డు భద్రత ఉత్సవాలలో భాగంగా వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం పరేడ్ మైదానంలో జిల్లా పోలీసు అధికారులకు, సిబ్బందికి అవగాహన నిర్వహించారు. ఈ అవగాహనా సదస్సులో ఎస్పీ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నియమాలు కేవలం వాహనదారులకే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడికి అవసరమని సూచించారు. ట్రాఫిక్ నియమాలు ఉన్నాయి వాహనదారులకే పరిమితం అన్నది అపోహ మాత్రమే. తల్లిదండ్రులు, పిల్లలు, పెద్దలు అందరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. ఇది వ్యక్తిగత భద్రతకే కాకుండా కుటుంబ రక్షణకు ముఖ్యమైనది. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, కారులో సీటు బెల్ట్లు ఉపయోగించాలి. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ వాడకూడదు. పిల్లలకు చిన్న వయస్సు నుంచే ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన కల్పించడం అవసరం. సైకిల్ నడిపేటప్పుడు, స్కూల్‌కి నడిచేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించేలా పిల్లలకు నేర్పించాలి భారత్‌లో ప్రతి సంవత్సరం సుమారు 1.5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ట్రాఫిక్ పోలీసులే కాకుండా, ప్రతి పౌరుడి బాధ్యతతోనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందనీ అన్నారు ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు. రోడ్లను సురక్షితంగా మార్చడానికి ప్రతి కుటుంబం కలిసి పనిచేయాలి. ముందుచూపు, జాగ్రత్తలు, క్రమశిక్షణతో రోడ్డు భద్రతను మెరుగుపరచవచ్చు. అన్నారు ఈ కార్యక్రమంలో సాయుధళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వర్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు



# విద్యార్థులందరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి...

**ఆర్థిక క్రమశిక్షణ ఎంతో ముఖ్యం..**
**మంచి వ్యక్తిత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలి...**
**ఎస్పి రావుల గిరిధర్...**

**వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ జనవరి 21:** వనపర్తి : వనపర్తి జిల్లా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిధర్ రావుల మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులు విద్యార్థి దశ నుంచే తమ యొక్క వ్యక్తిత్వాన్ని మెరుగుపరచుకొని సమాజంలో అత్యున్నతమైన పౌరులుగా తయారీ కావాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ బ్యాంకులో లభించే వివిధ ఖాతాల గురించి మరియు చిన్నతనం నుంచే బడ్జెట్ పై, ఆర్థిక ప్రణాళిక పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి ఆంజనేయులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఈ వర్క్ షాప్ ద్వారా ఆర్థికపరమైన అంశాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని మనీ మేనేజ్మెంట్ గురించి కూడా తెలియజేశారు.ఈ వర్క్ షాప్ సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వి. ఆంజనేయులు మరియు ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించడం అయినది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి DPMS భాష నాయక్ , అరుణ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా బాగా చదువుకుంటే బ్యాంకులలో అనేక రుణాలు అందుబాటులో ఉన్నాయని వాటిని వినియోగించుకొని మంచిగా అభివృద్ధి చెందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ALDM సాయి గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా నామిని గురించి పూర్తిగా తెలుసుకోవాలి అని సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా వనపర్తి యూనియన్ బ్యాంక్ మేనేజర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏటీఎం ని ఎలా వినియోగించుకోవాలి మరియు ఉద్గం పోర్టల్ గురించి కూడా తెలియజేశారు.. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ అశోక్ మాట్లాడుతూ విద్యాలక్ష్మి పోర్టల్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరొక రిసోర్స్ పర్సన్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ కేవైసీ, పిన్ నెంబర్లను, ఓటిపి లాంటి వివరాలను ఇతరులకు తెలియజేయకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రైనర్ శశికళ మాట్లాడుతూ బ్యాంకులు అందించేటువంటి ఇన్సూరెన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని మరీ ముఖ్యంగా PMSBY, PMJJBY మీ యొక్క తల్లిదండ్రులకు తప్పకుండా బ్యాంకులో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శివుడు మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుంచే పొదుపు అనేది చాలా ముఖ్యమని పొదుపు చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అర్హులందరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని

**దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం ప్రసాద్ గౌడ్**




**దమ్మాయిగూడ జనవరి 21,(సిటీ టైమ్స్) :** ప్రజా పాలనలో భాగంగా దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో నేడు నిర్వహించే గ్రామ సభ బుధవారం మధ్యాహ్నం 2 గం" నుండి సాయంత్రం 5 గం" వరకు స్థానిక వార్డు సభలలో అర్హులందరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గం ప్రసాద్ గౌడ్ పిలుపునిచ్చారు.అంతరం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా,రేషన్ కార్డుల పంపిణి వంటి పథకాల్లో ప్రజా ప్రభుత్వంలో చేస్తున్నటువంటి ప్రజా పాలన అభివృద్ధి పనులను ప్రజల సంక్షేమ పథకాలను గడప గడప కు తీసుకెళ్లుతున్నామన్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన నుండి కాంగ్రెస్ ప్రజాస్వామ్య పాలన కొనసాగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో పేద బడుగు బలహీన వర్గాలన్నింటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలకు కట్టుబడి ఉందని, దశల వారీగా వాటి అమలు ప్రక్రియను చేపడుతోందని తెలిపారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500కు వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. ఓవైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు వడ్డీలు కడుతూనే కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యం అని కొనియాడారు.





# రూ. 87.60 లక్షల వ్యయంతో చేపట్టి సుందరీకరణ పనులు ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



**హైదరాబాద్, జనవరి 21,(సిటీ టైమ్స్):** నగరంలో సుందరీకరణకు పెద్ద పీట వేసినట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం సాయంత్రం నారాయణగూడ, వై ఎం సి ఏ చౌరస్తా వద్ద మొత్తం రూ. 87.60 లక్షల వ్యయంతో చేపట్టిన సుందరీకరణ పనులు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. నారాయణగూడ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ కింద రూ. 40 లక్షల వ్యయంతో చేపట్టిన వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. అక్కడే రూ. 10.60 లక్షల వ్యయంతో చేపట్టిన ఫ్లై ఓవర్ రూపు ఓవర్ లైటింగ్ పనులు, వై ఎం సి ఏ చౌరస్తా వద్దు రూ. 37 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన డెకరేషన్ విద్యుత్ దీపాల ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రభుత్వ హయంలో హైదరాబాద్ నగరాన్ని మరింత అభివృద్ధికి కృషి చేస్తున్న నేపథ్యంలో సుందరీకరణ పనులు ముమ్మరంగా చేపట్టినట్లు తెలిపారు. నగర ప్రజలకు, హైదరాబాద్ కు వచ్చే పర్యాటకుల కోసం సుందరీకరణ పనులు కళాత్మక దృష్టితో చూసే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. గ్రేటర్ లో వివిధ ప్రాంతాల్లో నగర సుందరీకరణ కోసం ఫ్లై ఓవర్లు, సెంట్రల్ మీడియం, జంక్షన్లను గుర్తించి హైదరాబాద్ ఇమేజ్ ను పెంచేందుకు కళాత్మకంగా శిల్పాలు, వినూత్న థీమ్స్, జంక్షన్ ఇంప్రూవ్మెంట్ యువతకు, పిల్లలకు స్ఫూర్తి నిచ్చే పెయింటింగ్ చిత్రాలు, పార్కుల వద్ద సుందరీకరణ పనులు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే సుందరీకరణ నగరంగా గ్రేటర్ హైదరాబాద్ ను తీర్చిదిద్దే క్రమంలో 6 జోన్లకు మొత్తం రూ.149 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ఆరు జోన్ల పరిధిలో రూ. 149.84 కోట్ల అంచనా వ్యయంతో 224 సుందరీకరణ పనులు చేపట్టినట్లు మేయర్ పేర్కొన్నారు. చిన్నారులకు, యువతకు స్ఫూర్తినిచ్చే సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. ఫ్లైఓవర్లకు కళాత్మక చిత్రాలు వేయడం, పార్కులు, ప్రహరీ గోడలు, ప్రభుత్వ భవనాలు మొదలైన వాటిపై థీమ్స్ తో సుందరీకరణ చేయడం, సెంట్రల్ మీడియన్, ఎ.ఎస్ రేలింగ్ పనులు, జంక్షన్లలో ఇతివృత్తాలతో శిల్పాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహాలక్ష్మి, జోనల్ కమిషనర్ రవి కిరణ్, డి సి మారుతి దివాకర ్ఎస్ ఈ రత్నాకర్, , విద్యుత్ ఈ ఈ సంతోష్ ఈ ఈ లు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక...

మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ సర్కార్...
గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడమే పెద్ద తలనొప్పిగా మారింది...
ఎన్ని ఇబ్బందులు వచ్చిన ప్రజలకు ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడుతుంది...
దేశ చరిత్రను తిరగ రాసిన కాంగ్రెస్ ప్రభుత్వ రుణమాఫీ...
ఆత్మీయ రైతు భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ: 12 వేల ఆర్థిక సహాయం...
కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం ఇక నిరంతర ప్రక్రియ...
త్వరలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తాం...
నాకు రాజకీయంగా బిక్ష పెట్టిన చిన్నమందడి గ్రామాన్ని మర్చిపోను...
ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తూనే ఎమ్మెల్యేగా ఎన్నికయ్యా..
సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి నియోజకవర్గానికి అత్యధికంగా నిధులు తీసుకువస్తా...
సంక్షేమ పథకాల గ్రామసభల్లో
ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి...









**వనపర్తి బ్యూరో సిటీ టైమ్స్ జనవరి 21:** ఇందిరమ్మ రాజ్యంలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలలో వారిని భాగస్వాములను చేస్తామని ఇన్ని ఇబ్బందులు ఉన్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు

జనవరి 26 నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన ప్రతి లబ్ధిదారులను ఎంపిక చేసి లబ్ధి చేకూర్చేందుకు గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మంగళవారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖిల్లా గణపురం. పెద్దమందడి. గోపాల్ పేట మండలంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎంఎల్ఏ ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు కేంద్రంలో అధికారంలో ఉన్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి ధనిక రాష్ట్రంగా తెలంగాణను కెసిఆర్ కు అప్పగిస్తే ఏడున్నర లక్షల కోట్ల అప్పు చేసి రాష్ట్రాన్ని కెసిఆర్ సర్కార్ అధోగతి పాలు చేసిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అప్పులకు ప్రతినెల 6500 కోట్ల రూపాయలు వడ్డీలు చెల్లిస్తున్నామన్నారు. దేశ చరిత్రలో నే తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ ఒక చరిత్రకు ఎక్కిందని.. ఆత్మీయ రైతు భరోసా ద్వారా భూమిలేని నిరుపేదలకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ఈ నెల జనవరి 26 నుండి ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. త్వరలో నే కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం అందజేస్తామన్నారు తనకు రాజకీయంగా బిక్ష పెట్టిన చిన్న మందడి గ్రామాన్ని ఎప్పటికీ మర్చిపోనని ఇక్కడి నుండి ఎంపీటీసీగా ప్రాతినిధ్యం వహిస్తూనే వనపర్తి కి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారని చిన్నమందడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని గ్రామంలో ఇల్లు లేని వారు మొదటి ప్రాధాన్యతగా ఇండ్లు నిర్మించుకోవాలని ఎన్ని నిధులైన చిన్న మందడికి తీసుకువచ్చే బాధ్యతను తాను తీసుకుంటా న్నారు .సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి వనపర్తి నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు అత్యధికంగా నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్తానని ఎమ్మెల్యే మెగా రెడ్డి తెలిపారు.. అంతకుముందు జిల్లా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ. సంక్షేమ పథకాల మంజూరు కోరుతూ ప్రజాపాలన సందర్భంగా ప్రజలు దరఖాస్తు చేసుకోగా అట్టి దరఖాస్తులను జనవరి 16 నుండి 20 వరకు అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయడం జరిగింది. రూపొందించిన జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయా, ఇంకా అర్హత ఉన్న లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారా అనే విషయాలను ప్రజల సమక్షంలో తెలుసుకోడానికి జనవరి 21 నుండి 24 వరకు గ్రామ సభలు, వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా మంగళవారం మొదటి రోజు ఘనపూర్ మండలంలోని ఉప్పరిపల్లి, పెద్దమందడి మండలంలోని చీకర చెట్టు తాండా, ముందరి తాండా గ్రామాల్లో జరిగిన గ్రామ సభలకు జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గ్రామ సభను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకే అందాలనే ఉద్దేశ్యంతో అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి అర్హులైన వారి జాబితా రూపొందించడం జరిగిందన్నారు. ఈ జాబితాలో ఇంకా ఏమైనా మార్పు చేర్పులు ఉన్నాయా అనేది ప్రజల సమక్షంలో పెట్టీ ప్రజల అభిప్రాయాలు, సూచనలు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి ఈ నాలుగు పథకాలకు సంబంధించి అధికారులు గ్రామంలో సందర్శించి రూపొందించిన జాబితాలోని పేర్లను గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ చదివి వినిపిస్తారని చెప్పారు. చదివిన జాబితాలో ఎవరైనా అర్హులు కానీ వారు ఉంటే గ్రామసభలో నే అభ్యంతరం చెప్పాలని అలాంటి వారి పేర్లు తొలగించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అర్హత ఉండి ఇంకా పేర్లు రాని వారు ఎవరైనా ఉంటే మళ్ళీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉంటే గ్రామ సభలో కానీ మండలంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను పార్టీలకతీతంగా, అత్యంత పారదర్శకంగా నిజమైన ప్రతి లబ్ధిదారునికి పథకం ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం, 5 లక్షల ఆరోగ్యశ్రీ నీ 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. తర్వాత మరో రెండు గ్యారంటీ లు 200 యూనిట్ల వరకు పేదలకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం కొగుతుందని తెలిపారు. మరో గ్యారంటీ అయిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఒకేసారి 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటి ల్లో భాగంగా జనవరి 26న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మరో 4 సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, భూమి లేని నిరుపేద కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సంవత్సరానికి 10 వేల నుండి 12 వేల రూపాయల కు పెంచిన రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి సంక్షేమ పథకాలు ప్రారంభించబోతున్నారనీ తెలిపారు. ఈ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకే అందే విధంగా గ్రామ సభలు పెట్టీ ప్రజల ఆమోదంతో అర్హులకే లబ్ధి చేకూర్చేందుకు ఈ గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరుగుతుందని, జాబితాలో పేర్లు లేవని దిగాలు పడాల్సిన పనిలేదని భరోసా ఇచ్చారు. పేర్లు లేని వారు గ్రామ సభలో కానీ, ప్రజాపాలన సేవా కేంద్రంలో కానీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసరా పెన్షన్ 2000 నుండి 4000 లకు పెంచడం, పేద మహిళలకు రూ. 2500 ఆర్థిక సహాయం వంటి మరో రెండు హామీలు పెండింగ్ లో ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు మెరుగుపడిన వెంటనే వాటిని సైతం అమలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని హామి ఇచ్చారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ నిజమైన అర్హత కలిగిన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు అందాలని గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సభలోనే చెప్పాలని ప్రజలకు సూచించారు.వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఘనపూర్ మండల ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీఓ లు, ఎంపిఒ లు, పంచాయతీ సెక్రటరీ లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నఖిలి ధని లోన్ APP ద్వార రూ,,4కోట్ల కాజేసిన సైబర్ నేరగాళ్ళు
## ముఠాలోని ముగ్గురు నిందితుల పట్టివేత: సైబర్ క్రైం డిఎస్పీ NB, రత్నం

**రూ.,30 లక్షల విలువైన BREZZA CAR, JCB, 4 సెల్ ఫోన్ లు స్వాదీనం:**



**వనపర్తి క్రైమ్ సిటీ టైమ్స్ జనవరి 21:** వనపర్తి జిల్లాలో ఏ కష్టం లేకుండా సులువైన పద్ధతిలో డబ్బు సంపాయించాలనే దురాశతో ఆన్లైన్ పద్ధతిలో ధని లోన్ ఆప్ ద్వారా అమాయకులను నిలువు దోపిడీకి గురిచేశారు. లోన్ మంజూరి అయ్యిందని లేదా లోన్ కావాలంటే ఇస్తామని నమ్మించి ప్రాసెసింగ్ ఫీజుల పేరుతో అమాయకుల నుండి 4కోట్ల మేరా వసూలు చేసి మోసగించారు. మంగళవారం రోజు వనపర్తి పట్టణంలోని సీఐ కార్యాలయంలో వనపర్తి సైబర్ క్రైం డిఎస్పీ,NB, రత్నం, వనపర్తి సీఐ,క్రిష్ణ తెలిపిన ప్రకారం వివరాలు పొలికేపాడు గ్రామం, గోపాలపేట మండలం, వనపర్తి జిల్లా చెందిన, కావలి శివుడు శివ s/o భీమయ్య, వయస్సు: 28 సంవత్సరాలు, కులం: బోయ, వృత్తి: వ్యవసాయం సొంత బావమరిది పొలికేపాడు గ్రామస్తుడైన మండ్ల వెంకటేష్ s/o శాంతయ్య, తన ఫోన్ నెంబర్: XXXXXXXXXX కు ఎవరో గుర్తుతెలియని వ్యక్తి XXXXXXXXXX అనే ఫోన్ నెంబర్ నుంచి ఫోన్ చేసి నీకు ధని లోన్ సర్వీసెస్లో లోన్ పొందేందుకు అర్హత సాధించినారు మీకు లోన్ అవసరం ఉందా అని అడగగా, అప్పుడు ఫిర్యాది దారుని బామ్మర్ది అవసరం ఉంది అని చెప్పాగా, వారు ఫిర్యాది దారుని బామ్మర్ది వెంకటేష్ వివరాలు అన్నీ తీసుకుని లోన్ మంజూరు అయినది. లోన్ డబ్బులు మీ అకౌంట్ లోకి జమ కావాలంటే మీరు ఇన్సూరెన్స్, జీఎస్టీ, టీడీఎస్ మరియు ప్రాసెస్సింగ్ చార్జీలు ముందుగానే కట్టవలసి ఉంటుంది అని చెప్పారు. వారు చెప్పేది నిజమేనని అతని బావమరిది నమ్మి, అతని బ్యాంక్ అకౌంట్ పనిచేయందున ఫిర్యాది దారుని వద్దకు వచ్చి నాకు లోన్ మంజూరు అయింది. అందుకు కొన్ని డబ్బులు కట్టవలసి ఉంది, లోన్ డబ్బులు వచ్చాక నీకు తిరిగి చెల్లిస్తానని చెప్పి ఫిర్యాది SBI అకౌంట్ నంబర్: XXXXXXXXXXX నుంచి తేదీ: 29.11.2024 నాడు మధ్యాహ్నం అందాజ ఒంటిగంట సమయంలో విడతాల వారీగా గుర్తు తెలియని వ్యక్తి పంపిన క్యూఆర్ కోడ్లకు Phonepe ద్వారా 5250/, 5000/, 2250/, 9435/, 5000/, 5200/, మొత్తం: 32,135/ రూపాయలు పంపించినాడు. అయినా గాని నిందితులు ఇంకా డబ్బులు పంపమని అడుగుచుండగా ఫిర్యాది దారుని కి అనుమానం వచ్చి తెలిసిన వారి ద్వారా సైబర్ పోర్టల్ 1930 కు ఫోన్ చేసి జరిగిన విషయం తెలుపగా, వారు గుర్తు తెలియని సైబర్ నేరస్తుల ద్వారా మోసపోయారని తెలియజేయాగా గోపాలపేట పోలీస్ స్టేషన్కు కు వచ్చి రిపోర్ట్ .: 12/2025 U/s 318 (4) BNS, Sec 66 (D) IT Act కేసు నమోదు చేసినారు.

సదరు, ముద్ర & ధని లోన్ app ల ద్వారా మోసపోయిన సైబర్ ఫిర్యాదులు రాష్ట్ర స్థాయిలో పెద్ద మొత్తం లో నమోదు కాగా, ఇట్టి ఫిర్యాదుల విచారణలో భాగంగా గోపాలపేట పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన కేసు విచారణను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, శ్రీమతి. షికా గోయల్, DGP ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ అధ్వర్యంలో జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ,NB. రత్నం, ఎస్సై రవి ప్రకాష్, వనపర్తి సీఐ, కృష్ణయ్య , గోపాలపేట ఎస్సై నరేష్, జిల్లా సైబర్ సెక్యూరిటీ బ్యూరో సిబ్బంది మరియు జిల్లా పోలీసు సిబ్బంది ఉమ్మడిగా దర్యాప్తు చేసి తేదీ 2012025 నాడు 55 మంది సైబర్ నేరస్తులను గుర్తించి, తేదీ. 20.01.2025 నాడు (03) ముగ్గురిని ఆరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనైనది. అదేవిధంగా వారి వద్ద నుంచి దాదాపు 30 లక్షల రూపాయల విలువ గల ఒక BREZZA CAR, JCB మరియు (04) సెల్ ఫోన్ లు స్వాదీన పరుచుకోనైనది

**నిందితుల వివరాలు**

A1. ముదావత్ నరేష్ నాయక్ S/o కంద్యా నాయక్, వయస్సు 28 సంవత్సరాలు, కులం: లంబాడీ, Occవ్యాపారం, R/O సూర్తి తుండ వి, మూసాపేట్ మండలం, మహబూబ్నగర్ జిల్లా,
A2 ముదావత్ వెంకటేష్ నాయక్ తండ్రి కంద్యా నాయక్, వయస్సు: 42 సంవత్సరాలు, కులం:లంబాడీ, వృత్తి :ఆటో డ్రైవర్, నివాసం,సూర్తి తాండ వి, మూసాపేట్ మండలం, మహబూబ్నగర్ జిల్లా,
A3. ముదావత్ చందు నాయక్ తండ్రి భావు నాయక్, వయస్సు: 35 సంవత్సరాలు, కులం:లంబాడీ, వృత్తి,ప్లంబర్, నివాసం సూర్తి తాండ వి, మూసాపేట్ మండలం, మహబూబ్నగర్ జిల్లా,లను అరెస్ట్ చేసి విచారించగా, వారు ఇప్పటివరకు కోలకతా, ఢిల్లీ మరియు పాట్నా లలో ఉంటూ అంకిత్, పంకజ్, మరియు వారి సహచరులు చెప్పినట్లుగా సైబర్ నేరాలకు పాల్పడుతూ డబ్బులు సంపాదించినారు. అట్టి మొత్తం డబ్బులను వారి విలాసవంతమైన జల్సాలకు వాడుకున్నారు మరియు Car, JCB వంటి వాహనాలను కొనుగోలు చేసేందుకు వినియోగించినారు.

అక్రమంగా నకిలీ ముద్రా లోన్ ధని లోన్ app ల ద్వారా సేకరించిన కస్టమర్ల వివరాలు (పేరు, ఫోన్ నెంబర్, చిరునామా, email, అప్లికేషన్ చేసుకున్నా తేదీ, ఎంత లోన్ కావాలి అనే తదితర వివరాలు) కలిగిన Excel file ను పై వారి నుండి తీస్కొని, వారు ఏర్పాటు చేసిన రూంస్ నందు వుంటూ వారి దగ్గర ఉన్న phones తో data లో ఉన్న కస్టమర్లకు ఫోన్ చేసి వారికి లోన్ sanction చేస్తానని నమ్మించి వారి దగ్గర నుండి Insurance, TDS, GST, File closing charges, ప్రాసెసింగ్ ఫీస్, సర్వీస్ charges మరియు డాక్యుమెంట్ charges అని చెప్పి దాదాపుగా ₹10,000/ నుండి ₹40,000/ రూపాయలు తీసుకొని, వారికి లోన్ sanction అయింది అని ఒక Fake document పంపే వారు, సాయంత్రం వరకు కస్టమర్లకు ఫోన్ చేసి, తరువాత ఫోన్ లు స్విచ్ ఆఫ్ చేసేవారు. బాధితుల నుండి కొట్టేసిన డబ్బులో పై భీహార్, కోలకత కు చెందిన వారు 70% తీసుకొని, 30% డబ్బులు కమిషన్ రూపంలో మన రాష్ట్రం నుంచి వెళ్ళి పని చేసే నిందితుల కు ఇచ్చే వారు.

వీరందరూ రెండు తెలుగు రాష్ట్రాలలో అందాజ 1000012000 వేల మందికి ఫోన్ చేసి మోసాగించాలని చూశారు కానీ, దాదాపు 1000 మందిని మోసగించి, అందరూ కలసి దాదాపు నాలుగు కోట్ల రూపాయలు (₹4,00,00,000/) కాజేసినారు. మిగితా నిందితుల కోసం వనపర్తి ఎస్పీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినారు. మిగిత నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు.



# వరల్డ్ రికార్డుపై కన్నేసిన తిలక్ వర్మ..

ఇంగ్లండ్‌భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ బుధవారం(జనవరి 22) నుంచి ప్రారంభం కానుంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇరు జట్ల మధ్య తొలి టీ20 జరగనుంది. ఈ మ్యాచ్ కోసం సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు అన్ని విధాల సిద్ధమైంది. ఇక ఈ మ్యాచ్‌కు ముందు టీమిండియా మిడిలార్డర్ ఆటగాడు, హైదరాబాదీ తిలక్ వర్మ(Tilak varma)ను ఓ వరల్డ్ రికార్డు ఊరిస్తోంది. ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ సెంచరీ సాధిస్తే.. వరుసగా మూడు టీ20 ఇన్నింగ్స్‌లలో సెంచరీలు నమోదు చేసిన తొలి ప్లేయర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. 22 ఏళ్ల తిలక్ వర్మ గత నవంబర్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన టీ20 సిరీస్‌లో ఆఖరి రెండు మ్యాచ్‌లలోనూ సెంచరీలతో మెరిశాడు. ఆ తర్వాత తిలక్‌కు ఇదే తొలి అంతర్జాతీయ టీ20 మ్యాచ్. ఈ మ్యాచ్‌లో యువ సంచలనం మరోసారి మూడంకెల స్కోరును అందుకోగల్గితే క్రికెట్ చరిత్రలో తన పేరును సువర్ణ అక్షరాలతో లిఖించుకుంటాడు. ఇప్పటివరకు ఏ క్రికెటర్ కూడా వరుసగా మూడు టీ20 ఇన్నింగ్స్‌లలో సెంచరీ మార్క్‌ను అందుకున్నారు. సంజూ శాంసన్, రూసో, ఫిల్ సాల్ట్ వంటి క్రికెటర్లు వరుసగా రెండు సెంచరీలు నమోదు చేసినప్పటికి.. మూడో సెంచరీని మాత్రం సాధించలేకపోయారు. ఇప్పుడు ఈ రేర్ ఫీట్ సాధించే అవకాశం తిలక్‌కు లభించింది. తిలక్ ఉన్న అద్భుతమైన ఫామ్‌లో ఈ అరుదైన రికార్డు సాధించడం పెద్ద కష్టం కాకపోవచ్చు. అతడు మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చే అవకాశముంది. గత సిరీస్‌లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన బ్యాటింగ్ పొజిషన్(ఫస్ట్ డౌన్)ను తిలక్‌కు త్యాగం చేశాడు. ఆ పొజిషన్‌లోనే బ్యాటింగ్‌కు వచ్చి సెంచరీలతో మెరిశాడు తిలక్. ఆ సిరీస్ తర్వాత సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ ఈ హైదరాబాదీ సత్తాచాటాడు. ఇప్పటివరకు భారత్ తరపున 20 టీ20లు ఆడిన వర్మ..51.33 సగటుతో 616 పరుగులు చేశాడు.

**ఇంగ్లండ్‌తో తొలి టీ20కి భారత తుదిజట్టు(అంచనా)**

సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి.

బెంచ్: వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్, హర్షిత్ రాణా, రవి బిష్ణోయి.

**ఇంగ్లండ్ తుది జట్టు:** బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జోస్ బట్లర్ (కెప్టతెన్), హ్యారీ బ్రూక్ (వైస్ కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, జాకబ్ బెథెల్, జామీ ఓవర్‌టన్, జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్



## అండర్19 ప్రపంచ కప్.. వైష్ణవి హ్యాట్రిక్..

# మలేసియాపై భారత్ ఘన విజయం

### మహిళల అండర్19 టీ20 ప్రపంచ కప్‌లో భారత్ వరుసగా రెండో విజయం

**కౌలాలంపూర్:**

అండర్19 టీ20 ప్రపంచ కప్‌లో భారత అమ్మాయిల జోరు కొనసాగుతోంది. వెస్టిండీస్‌పై గెలిచి శుభారంభం చేసిన భారత్.. మంగళవారం మలేసియాతో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ ఘన విజయం సాధించింది. తొలుత భారత బౌలర్లు విజృంభించడంతో మలేసియా.. 14.3 ఓవర్లలో 31 పరుగులకే ఆలౌటైంది. ఇందులో 11 ఎక్స్‌ట్రాలు ఉండటం గమనార్హం. మలేసియా బ్యాటర్లలో ఒక్కరూ రెండంకెల స్కోరు చేయలేదంటే మన బౌలర్ల జోరు ఎలా సాగిందో అర్థం చేసుకోవచ్చు. నూర్ అలియా హైరున్ (5), హుస్నా (5) పరుగులు చేశారు. ఈ స్వల్ప లక్ష్యాన్ని భారత్ 2.5 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా ఛేదించింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (27*; 12 బంతుల్లో 5 ఫోర్లు) మెరిసింది. కమలిని (4*) పరుగులు చేసింది. భారత బౌలర్ వైష్ణవి శర్మ (5/5) సంచలన బౌలింగ్‌తో ఆకట్టుకుంది. ఆమె తన చివరి ఓవర్‌లో నూర్ ఐన్ బింటి రోస్లాన్ (3), నూర్ ఇస్మా దానియా (0), సితి నజ్వా (0)ను పెవిలియన్‌కు పంపి హ్యాట్రిక్ సాధించింది. ఆయుషి శుక్లా (3/8) అదరగొట్టింది. వైష్ణవి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో (జనవరి 23) శ్రీలంకతో తలపడనుంది.

# భారత్‌తో తొలి టీ20.. తుది జట్టును ప్రకటించిన ఇంగ్లాండ్

### భారత్, ఇంగ్లాండ్ మధ్య జనవరి 22న ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టీ20

వరుసగా టెస్టు సిరీస్ వైఫల్యాలు చవిచూసిన టీమ్‌ఇండియా.. ఛాంపియన్స్ ట్రోఫీలో వన్డే సమరానికి ముందు.. పొట్టి ఫార్మాట్ కిక్కు అందించేందుకు సై అంటోంది. రేపటి నుంచే (జనవరి 22) ఇంగ్లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ప్రారంభంకానుంది. ఫిబ్రవరి 6 నుంచి ఇరుజట్ల మధ్య వన్డే సిరీస్ మొదలవనుంది. అలవోకగా సిక్సర్లు బాదే హిట్టర్లు.. బంతిని బౌండరీలు దాటించే బ్యాటర్లు.. ధనాధన్ ఇన్నింగ్స్‌లతో చెలరేగే ఆల్‌రౌండర్లు.. ఇలా ఏ రకంగా చూసుకున్నా రెండు జట్లు సమవుజ్జీలుగా కనిపిస్తున్నాయి. దీంతో ఈ పొట్టి సిరీస్ అభిమానులకు అసలు సిసలు వినోదాన్ని అందించడం ఖాయం. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఒక రోజు ముందే ఇంగ్లాండ్ తుది జట్టును ప్రకటించింది. కెరీర్‌లో మూడు టీ20లు ఆడిన ఫాస్ట్‌బౌలర్ గస్ అట్కిన్సన్ ఏడాది తర్వాత టీ20 మ్యాచ్ ఆడనున్నాడు. అతను చివరగా 2023 డిసెంబరులో వెస్టిండీస్‌తో జరిగిన టీ20లో ఆడాడు. ఆదిల్ రషీద్‌ను ఏకైక స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తీసుకున్నారు. పార్ట్ టైమ్ స్పిన్నర్లు లివింగ్‌స్టన్, జాకబ్ బేథల్‌లను కూడా తుది జట్టులోకి ఎంపిక చేశారు. మరో విషయం ఏంటంటే.. యువ బ్యాటర్ హ్యారీ బ్రూక్‌ను ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల వైస్ కెప్టెన్‌గా నియమించారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య ఇప్పటివరకు 24 టీ20లు జరగ్గా.. ఇంగ్లిష్ జట్టు 11 మ్యాచ్‌ల్లో గెలిచింది. భారత గడ్డపై 11 మ్యాచ్‌లు ఆడి ఐదుసార్లు గెలిచింది.

భారత్‌తో తొలి టీ20కి ఇంగ్లాండ్ తుది జట్టు: బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జోస్ బట్లర్ (కెప్టెన్), హ్యారీ బ్రూక్, లియామ్ లివింగ్‌స్టోన్, జాకబ్ బెథెల్, జేమీ ఓవర్టన్, గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.




## బీసీసీఐ కొత్త నిబంధనలపై

# స్పందించిన జోస్ బట్లర్

### భారత క్రికెట్ వ్యవస్థను గాడినపెట్టేందుకు బీసీసీఐ ఇటీవల 10 పాయింట్లతో కూడిన నియమావళి

భారత క్రికెట్ వ్యవస్థను గాడినపెట్టేందుకు బీసీసీఐ ఇటీవల నూతన నియమావళిని తీసుకొచ్చింది. క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేసింది. 10 పాయింట్లతో కూడిన నియమావళిని సెంట్రల్ కాంట్రాక్టు ఆటగాళ్లకు బీసీసీఐ పంపించింది. ప్రతి ఒక్క ఆటగాడు దేశవాళీ క్రికెట్లో తప్పనిసరిగా ఆడటం ఈ కొత్త రూల్స్‌లో ప్రధానమైనది. విదేశాల్లో పర్యటనల సమయంలో క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యుల బసపైనా బీసీసీఐ పరిమితులు విధించింది. సుదీర్ఘ పర్యటనలో భాగస్వామి, పిల్లలు రెండు వారాలు మాత్రమే ఉండొచ్చు. తక్కువ వ్యవధి సిరీస్‌లో కేవలం వారం రోజులు మాత్రమే అనుమతి ఉంటుంది. కుటుంబ సభ్యుల ప్రయాణం గురించి కార్యదర్శితో మాట్లాడాలని, ఆటగాళ్లు తనను అడుగుతున్నారని కెప్టెన్ రోహిత్ శర్మ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టు ప్రకటన సందర్భంగా అన్నాడు. టీ20, వన్డే సిరీస్ కోసం భారత పర్యటనకు వచ్చిన ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ బీసీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై స్పందించాడు. అంతర్జాతీయ పర్యటనల సమయంలో ఆటగాళ్లకు ఫ్యామిలీ సపోర్ట్ ఉండటం చాలా కీలకమని పేర్కొన్నాడు. ‘ఇది (క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యుల బస) చాలా ముఖ్యమైనదని నేను భావిస్తున్నాను. మనం ఇప్పుడు ఆధునిక ప్రపంచంలో జీవిస్తున్నాం. విదేశీ పర్యటనల్లో క్రికెటర్లు కుటుంబాలతో కలిసి ప్రయాణిస్తే బాగుంటుంది. ఫ్యామిలీతో కలిసి ఆ సమయాన్ని ఆస్వాదించాలి. ఎందుకంటే తీరిక లేని షెడ్యూల్‌తో క్రికెటర్లు ఎక్కువ కాలం ఇంటికి దూరంగా ఉంటారు. ఇది (కుటుంబ సభ్యులు వెంట రావడం) క్రికెట్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుందని నేనైతే అనుకోను. దీని గురించి ఎక్కువగా ఆలోచించాల్సిన అవసరం లేదు. నా



అభిప్రాయం ప్రకారం క్రికెటర్లకు ఇంటికి దూరంగా ఉన్నామనే ఫీలింగ్ కలగకుండా ఉండాలంటే వారి వెంట ఫ్యామిలీ ఉండటం చాలా ముఖ్యం. ఇది వారిని ఎమోషనల్‌గా, మానసికంగా బలంగా ఉంచుతుంది’ అని బట్లర్ వివరించాడు. ఇదిలా ఉండగా.. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జనవరి 22న ఈడెన్ గార్డెన్స్ (కోల్‌కతా)లో తొలి మ్యాచ్ జరగనుంది.

సిటీటైమ్స్ తెలుగు దినపత్రిక

city times Cinema సినిమా



# 'నాంది' లాగే 'భైరవం' థ్రిల్ చేస్తుంది

''ఆ రామలక్ష్మణులను సముద్రం దాటించేందుకు ఆంజనేయుడు ఉంటే.. ఈ రామలక్ష్మణులకు ఏ కష్టం రాకుండా చూసుకోడానికి ఈ శ్రీనుగాడు ఉన్నాడు'' అంటున్నారు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఇప్పుడాయన.. నారా రోహిత్, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'భైరవం'. విజయ్ కనకమేడల తెరకెక్కించిన ఈ సినిమాని కె.కె.రాధామోహన్ నిర్మించారు. ఆనంది, అదితి శంకర్, దివ్య పిళ్లై కథానాయికలు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ చిత్రం త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ఇది ఓ గుడి, ముగ్గురు మిత్రుల చుట్టూ సాగే యాక్షన్ కథని అర్థమవుతోంది. ఈ సందర్భంగా హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ''ఈసారి వస్తే కథా బలమున్న చిత్రంతోనే రావాలి..కచ్చితంగా గట్టిగా కొట్టాలి అనే ఆలోచనతో ఉన్నప్పుడు ఈ సినిమా నా దగ్గరకొచ్చింది. దీనికోసం దర్శకుడు విజయ్ కనకమేడల చాలా కష్టపడ్డారు. అలాగే ఈ కథకు.. ఇందులోని ప్రధాన పాత్రలకు నారా రోహిత్, మంచు మనోజ్ అద్భుతంగా న్యాయం చేశారు. ప్రేక్షకులకు ఓ మంచి అనుభూతిని అందించాలన్న ఉద్దేశంతోనే మేమంతా చాలా కష్టపడి ఈ చిత్రం చేశాం. దీన్ని అందరూ ఆదరించి.. ఆశీర్వదించాలని కోరుకుంటున్నా'' అన్నారు. ''చాలా మంచి కమర్షియల్ చిత్రమిది. నా కెరీర్‌లో ఎప్పుడూ చేయని ఓ విభిన్నమైన పాత్రను ఇందులో పోషించా. ఇది నాకు మంచి జ్ఞాపకం లాంటి సినిమాగా గుర్తుండిపోతుంది. దర్శకుడు విజయ్, నిర్మాత రాధా మోహన్ వల్లే ఈ సినిమాని నాలుగు నెలల్లో పూర్తి చేయగలిగాం'' అన్నారు నారా రోహిత్. మంచు మనోజ్ మాట్లాడుతూ.. ''ఈ చిత్రం చేశాక దర్శకుడు విజయ్‌కు నేను పెద్ద అభిమానినైపోయా. ఎందుకంటే ముగ్గురు హీరోలు.. ఇంత మంది ఆర్టిస్టలతో ఇలాంటి చిత్రాన్ని నాలుగు నెలల్లో పూర్తి చేయడమంటే మామూలు విషయం కాదు. ఈ సినిమాలో సాయి శ్రీనివాస్ అదరగొట్టాడు. నారా రోహిత్ పాత్ర కూడా అద్భుతంగా వచ్చింది. ఈ చిత్రం కచ్చితంగా దుమ్ములేపేస్తుంది'' అన్నారు. ''మా ముగ్గురు హీరోల సహకారంతోనే ఈ చిత్రాన్ని ఇంత త్వరగా పూర్తి చేయగలిగా. నారా రోహిత్ ఇందులో మునుపెన్నడూ చూడని విధంగా కొత్తగా కనిపిస్తారు. ఆయనలోని మాస్ యాక్షన్ బయటకొచ్చింది. మనోజ్ పాత్ర అందర్నీ షాక్‌కు గురిచేస్తుంది. ఈ చిత్రంతో సాయి శ్రీనివాస్ ఓ మెట్టు పైకి ఎక్కడమే కాక నన్ను ఓ స్థాయికి తీసుకెళ్లనున్నారు. నా 'నాంది' చూసి అందరూ ఎంత థ్రిల్ ఫీలయ్యారో.. ఈ సినిమా చూసి కూడా అంతే థ్రిల్‌గా, ఎమోషనల్‌గా ఫీలవుతారు. ఈ సినిమాకి శ్రీచరణ్ అద్భుతమైన పాటలందించారు'' అన్నారు దర్శకుడు విజయ్ కనకమేడల. ఈ కార్యక్రమంలో అదితి శంకర్, కె.కె.రాధామోహన్, మాగంటి, శ్రీధర్, సంపత్ రాజ్, సందీప్ రాజ్, బ్రహ్మ కడలి, తిరుపతి, తూము వెంకట్, శ్రీచరణ్ పాకాల, ఛోటా కె.ప్రసాద్, రిషి, ప్రసన్న, సుధీర్, బేబీ కృతినందన్ తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌గోపాల్ వర్మతో విభేదాలా? ఊర్మిళ ఏమన్నారంటే

'అంతం', 'గాయం', 'రంగీలా', 'సత్య'.. ఇలా రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రాల్లో హీరోయిన్‌గా నటించి మంచి గుర్తింపు పొందిన నటి ఊర్మిళా మాతోండ్కర్. హిట్ కాంబినేషన్‌గా నిలిచిన వీరిద్దరు ఆ తర్వాత మళ్లీ కలిసి పనిచేయకపోవడంపై బాలీవుడ్‌లో పలు ఊహాగానాలు వచ్చాయి. 'సత్య' రీ రిలీజ్ సందర్భంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో 'మీ మధ్య విభేదాలా?' అనే ప్రశ్న ఎదురవగా ఆమె స్పందించారు. డైరెక్టర్‌తో అభిప్రాయభేదాల్లేవని స్పష్టం చేశారు. ''మేం మళ్లీ కలిసి పని చేయకపోవడానికి ప్రత్యేక కారణమంటూ ఏం లేదు. ఆయన తెరకెక్కించిన 'కంపెనీ' (2002), 'రామ్‌గోపాల్ వర్మ కీ ఆగ్' (2007) చిత్రాల్లో ప్రత్యేక గీతాల్లో నటించా. గొప్ప దర్శకుల్లో ఆర్జీవీ ఒకరు. ఆయన సినిమా ఇన్‌స్టిట్యూషన్. ఆయన దర్శకత్వంలో నటించినందుకు గర్వపడుతున్నా. అవకాశం వస్తే రామ్‌గోపాల్ వర్మ, మనోజ్ బాజ్‌పాయ్‌తో కలిసి మళ్లీ సినిమా చేసేందుకు ఆసక్తిగా ఉన్నా'' అని తెలిపారు.

**రికార్డుల 'సత్య'**

జేడీ చక్రవర్తి, మనోజ్ బాజ్‌పాయ్, ఊర్మిళ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రమే 'సత్య'. 1998లో విడుదలై మంచి విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఈ నెల 17న పలు థియేటర్లలో రీ రిలీజైంది. ఇండియన్ పనోరమ విభాగంలో అంతర్జాతీయ చలనచిత్రోత్సవాల్లో ఈ సినిమా ప్రదర్శితమైంది. ఉత్తమ సహాయ నటుడిగా మనోజ్ బాజ్‌పాయ్‌కు జాతీయ అవార్డు అందుకున్నారు. హీరోయిన్‌గా ముందు మహిమా చౌదరిని తీసుకోవాలనుకున్నారుగానీ ఫైనల్‌గా ఊర్మిళను ఎంపిక చేశారు. ఊర్మిళ చివరిగా 2018లో వచ్చిన 'బ్లాక్‌మెయిల్' సినిమాలో స్పెషల్ సాంగ్‌లో నటించారు.







## చిలుకూరు ఆలయంలో ప్రియాంకా చోప్రా..
# కొత్త ప్రయాణమంటూ పోస్టు

ప్రముఖ నటి ప్రియాంకా చోప్రా హైదరాబాద్ నగర శివారులోని చిలుకూరు బాలాజీ ఆలయాన్ని సందర్శించారు. సంబంధిత ఫొటోలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. బాలాజీ ఆశీస్సులతో కొత్త ప్రయాణం మొదలు పెడుతున్నట్టు తెలిపారు. లాస్ ఏంజెలెస్ నుంచి ఆమె కొన్ని రోజుల క్రితం హైదరాబాద్ వచ్చిన సంగతి తెలిసిందే. మహేశ్ బాబు హీరోగా రాజమౌళి తెరకెక్కించనున్న SSMB29 (వర్కింగ్ టైటిల్)లో ప్రియాంక హీరోయిన్‌గా ఎంపికయ్యారంటూ ఇటీవల వార్తలొచ్చాయి. ఆ ప్రాజెక్టు కోసమే ఆమె హైదరాబాద్ వచ్చారంటూ నెట్టింట చర్చ జరిగింది. ఆ సినిమాని ఉద్దేశించే కొత్త ప్రయాణమని చెప్పినట్టు పలువురు సినీ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

# లండన్‌లోను ఎమర్జెన్సీకి బ్రేక్

థియేటర్‌లో ఖలీస్తానీల గలాటా ఇంతలోనే ఈ సోమవారం లండన్‌లోని ఒక థియేటర్‌లో ఖలిస్తాన్ అనుకూల కార్యకర్తలు సినిమా హాల్‌లోకి చొరబడి సినిమాను నిలిపివేయాలని డిమాండ్ చేయడంతో అంతరాయం కలిగింది. కంగనా రనౌత్ నటించిన `ఎమర్జెన్సీ` ఎన్నో కష్టాల నడుమ విడుదలై, చివరికి బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోకపోవడం నిరాశపరిచింది. ఈ సినిమా విడుదలైన మూడు రోజుల్లో కేవలం 10కోట్లు మాత్రమే వసూలు చేసింది. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పాత్రలో కంగన అద్భుతంగా నటించిందని ప్రశంసలు కురిసినా కానీ, బాక్సాఫీస్ వసూళ్ల పరంగా తీవ్రంగా నిరాశపరిచింది. దీనికి తోడు పంజాబ్‌లో ఈ సినిమాని ఆడనివ్వకుండా శిక్కు సంస్థలు నిరసనలు వ్యక్తం చేసాయి. థియేటర్ల ఎదుట గలాటా వాతావరణం షాకిచ్చింది. ఇంతలోనే ఈ సోమవారం లండన్‌లోని ఒక థియేటర్‌లో ఖలిస్తాన్ అనుకూల కార్యకర్తలు సినిమా హాల్‌లోకి చొరబడి సినిమాను నిలిపివేయాలని డిమాండ్ చేయడంతో అంతరాయం కలిగింది. థియేటర్ లోపల ప్రేక్షకులతో వారు మాటల యుద్ధానికి దిగారు. లండన్‌లోని హారో సినిమా హాల్‌లోకి ఎమర్జెన్సీ స్క్రీనింగ్ మధ్యలో కొందరు ప్రేక్షకుల ముందుకు దూసుకువచ్చి నినాదాలు చేస్తున్న వీడియోలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. `ఖలిస్తాన్ జిందాబాద్!` అంటూ స్క్రీన్ ముందు నినదించడంతో షోకు అంతరాయం ఏర్పడింది. థియేటర్‌లోని ప్రేక్షకులతో ఖలిస్తానీ కార్యకర్తలు వాదించారు. ఈ చిత్రం సమాజాన్ని చెడుగా చూపించిందని వారు పదే పదే వాదించడం కనిపించింది. దుండగులపై థియేటర్ అధికారులు ఇంకా ఫిర్యాదు చేయలేదు. ఫిబ్రవరి వినోదాల విందు.. బాక్సాఫీస్ బరిలో క్రేజీ చిత్రాలు..! భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ బయోపిక్ అయిన ఎమర్జెన్సీ చిత్రంతో కంగనా దర్శకురాలిగా ఆరంగేట్రం చేసింది. కంగన ఇందిరగా ప్రధాన పాత్ర పోషించింది. తన నటనకు అద్భుత ప్రశంసలు కురిసాయి. అయితే ఈ చిత్రం ఫస్ట్ లుక్ విడుదలైనప్పటి నుండి వివాదాలకు కేంద్రంగా ఉంది. పలుమార్లు విడుదల ఆలస్యమైంది. ఈ చిత్రం ముందుగా సెప్టెంబర్ 2024లో విడుదల కావాల్సి ఉన్నా సెన్సార్ బోర్డు దీనికి సర్టిఫికేట్ ఇవ్వడానికి నిరాకరించడంతో చివరి నిమిషంలో వాయిదా పడింది. ఈ చిత్రంలో సిక్కు సమాజాన్ని చిత్రీకరించడాన్ని అనేక సిక్కు సంస్థలు వ్యతిరేకించాయి. దీనివల్ల సీబీఎఫ్‌సి సూచించిన కట్స్ , మార్పులను పాటించాక రిలీజ్ కి లైన్ క్లియరైంది.



# ధనుష్‌కు బిచ్చగాడి పాత్ర గురించి చెప్పడానికి సంకోచించా: శేఖర్ కమ్ముల

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక కీలక పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కుబేర'. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి శేఖర్ కమ్ముల ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ కథ ధనుష్‌కు చెప్పడానికి కాస్త సంకోచించినట్లు ఆయన తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ''కుబేర' కథ సిద్ధమైంది. బిచ్చగాడి పాత్ర గురించి ధనుష్‌కు ఎలా చెప్పాలా?అని కాస్త సంకోచించా! ఎందుకంటే అసలు నేను ఆయనకు తెలుసో లేదోనన్న అనుమానం కూడా నన్ను వెంటాడింది. నేను ఆయనకు ఫోన్ చేయగానే, ధనుష్ నన్ను ఆశ్చర్యపరిచారు. నేను తీసిన వాటిలో ఆయన ఫేవరెట్ మూవీలు, అందులోని సన్నివేశాల గురించి మాట్లాడటం మొదలు పెట్టారు. ధనుష్‌లాంటి నటుడితో పనిచేయడం సంతోషంగా ఉంది'' అని శేఖర్‌కమ్ముల చెప్పుకొచ్చారు. ఇక వరుస చిత్రాలతో బిజీగా ఉన్న రష్మిక కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తోంది. ఆమె గురించి మాట్లాడుతూ.. ''రష్మిక చాలా కష్టపడతారు. ఈ కథ చెప్పడానికి వెళ్లినప్పుడు ముంబయిలో ఆమె 'యానిమల్' మూవీ డబ్బింగ్ చెబుతున్నారు. అదే సమయంలో 'పుష్ప 2' షూటింగ్ కూడా జరుగుతోంది. ముంబయి నుంచి హైదరాబాద్‌కు విరామం లేకుండా ప్రయాణిస్తూనే ఉన్నారు. 'కుబేర' సెట్‌కు వచ్చినప్పుడు ఒక్కరోజు కూడా ఆమెలో నీరసం, నిస్సత్తువ కనిపించలేదు. నిజంగా ఆమె ఒక మెరుపు. ఇందులో మీ పక్కంటి అమ్మాయిగా రష్మిక కనిపిస్తారు. ఇప్పటివరకూ రష్మిక, ధనుష్ కలిసి నటించడం చూడలేదు. ఇందులో వారి స్క్రీన్ ప్రజెన్స్ చాలా కొత్తగా ఉంటుంది'' అని శేఖర్ కమ్ముల అన్నారు. ఇదొక భిన్నమైన సోషల్ డ్రామా కథాంశంతో తెరకెక్కుతున్నట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. ఇందులో ధనుష్ మునుపెన్నడూ చేయని కొత్త పాత్రలో కనిపించనున్నారు. రాజకీయాంశాలకూ ఇందులో పెద్ద పీట వేసినట్లు తెలుస్తోంది. పైకి బిచ్చగాడిగా (ధనుష్) కనిపిస్తున్న వ్యక్తి ఎవరు? అతను ఎందుకు అలా మారాల్సి వచ్చింది? అతని నేపథ్యం ఏంటన్నది ఆసక్తికరంగా చూపించబోతున్నారు. నాగార్జున ఇందులో ఈడీ అధికారి పాత్ర పోషిస్తున్నట్లు టాక్.



## తండ్రి కాబోతున్న కిరణ్ అబ్బవరం.. ఫొటో షేర్ చేసిన హీరో

టాలీవుడ్ హీరో కిరణ్ అబ్బవరం శుభవార్త చెప్పారు. తాను తండ్రిని కాబోతున్నట్లు వివరించారు. ఈ విషయాన్ని తెలుపుతూ మంగళవారం ఉదయం పోస్ట్ పెట్టారు. తన సతీమణి రహస్యతో దిగిన స్పెషల్ ఫొటోను అభిమానులతో పంచుకున్నారు. 'మా ప్రేమ పెరుగుతోంది' అని ఆ ఫొటోకు క్యాప్షన్ పెట్టారు. ఈ సంతోషకరమైన సమయంలో అందరి ఆశీస్సులు తమకు ఉండాలని కోరుకున్నారు. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. కిరణ్‌రహస్య దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. 'రాజావారు.. రాణిగారు' (2019)తో కిరణ్ తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అందులో రహస్య హీరోయిన్‌గా నటించారు. ఆ మూవీ షూటింగ్‌లోనే ఇద్దరి మధ్య ఏర్పడిన స్నేహం.. తర్వాత ప్రేమగా మారింది. గతేడాది ఆగస్టులో వీరిద్దరూ వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. కుటుంబసభ్యులు, కొద్దిమంది అతిథుల సమక్షంలో వీరి వివాహం జరిగింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ఇటీవల 'క'తో కిరణ్ అబ్బవరం సూపర్‌హిట్‌ను అందుకున్నారు.



Printed, Published and Owned by B.PRAMOD KUMAR, B258, Phase1, Vanasthalipuram, Hyderabad70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor: N.Ramakrishna Reddy, email: citytimestd@gmail.com, RNI: APTEL/2001/5896